18 వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 పేజీలు 13








# మహిళా పోరాట శక్తికి ప్రతీక ఐలమ్మ

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మహిళా పోరాట శక్తికి ప్రతీక అని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటా అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పురస్కరించుకొని గురువారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కమిషనర్ ఆమ్రపాలి కాటా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనితగా,

మిగతా 2లో

# గణేష్ నగర్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ గణేష్ నగర్ బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటూ, నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.

మిగతా 2లో

## వనస్థలిలో చిరు వ్యాపారులపై

# జిహెచ్ఎమ్‌సి జులుం

- రైతు బజార్ వద్ద తోపుడు బండ్లు, షెడ్ల తొలగింపు పెద్దలను వదిలి బడుగులపై ప్రతాపం అంటున్న వీధి వ్యాపారులు
- కుటుంబాలను రోడ్డు పాలు చేశారని ఆవేదన
- ట్రాఫిక్ సమస్య పేరుతో తమ కుటుంబాలను ఆగం చేయొద్దు
- జీవనోపాధి పోవడంతో రోడ్డుపై బైఠాయించిన స్ట్రీట్ వెండర్స్
- అక్రమ నిర్మాణాలు, అక్రమార్కులను వదిలి తమపై ప్రతాపమా అంటున్న బడుగులు

మిగతా 2లో





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃజిహెచ్ఎమ్‌సి ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని వనస్థలిపురం డివిజన్ రైతు బజార్ చౌరస్తాలో సుమారు 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్న పేదలపై బుధవారం జిహెచ్ఎమ్‌సి కొరడా ఝుళిపించింది. తోపుడు బండ్లు, షెడ్ల మూలంగా




# వనస్థలిలో చిరు వ్యాపారులపై జిహెచ్ఎమ్‌సి జులుం

**మొదటి పేజి తరువాయి :** ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయన్న ఫిర్యాదుల మేరకు జిహెచ్ఎమ్‌సి అధికారులు చిరు వ్యాపారుల సముదాయాలపై దాడి చేసి కూల్చి వేశారు. ఒక్క సారిగా అధికారులు విరుచుకుపడి కూల్చి వేయడంతో ఆంధోళన చెందిన స్ట్రీట్ వెండర్స్ కూల్చి వేతల అనంతరం రాత్రి నుంచి అదే స్థలంలో తమ బతుకు ఇక్కడే తాము ఇక్కడే ఉంటామంటు భైఠాయించారు. గురువారం ఉదయం కూడా అక్కడే భైఠాయించిన చిరు వ్యాపారులు పెద్దలను ఒదిలి పేదలపై జిహెచ్ఎమ్‌సి కక్ష ఏంటని ప్రశ్నించారు. నగరంలో ఎక్కడా లేని ట్రాఫిక్ సమస్య ఒక్క వనస్థలిపురం రైతు బజార్ వద్దనే ఉందా అన్నారు. ట్రాఫిక్ సమస్య పేరుతో పేదల జీవనోపాదిపై దెబ్బకొడుతున్నారని, అక్రమ నిర్మాణాలు, వ్యాపార సముదాయల ముందు ఫుట్ పాత్‌ల ఆక్రమణలపై చర్యలు తీసుకోకుండా స్ట్రీట్ వెండర్స్ అయిన పేదలపై జిహెచ్ఎమ్‌సి ప్రతాపం చూపడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. వనస్థలిపురంలో ఏ రహదారి చూసినా ట్రాఫిక్ సమస్యనే ఉందని, తమ వల్ల ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేదని కావాలనే కొంత మంది తమ బతుకులను ఆగం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. గత 40 సంవత్సారాలుగా తాము ఇక్కడే పండ్లు, పూలు అమ్ముకుంటు జీవనం సాగిస్తున్నామని తమవి వ్యాపారాలు కావని కుటుంబ పోషణ కోసం మాత్రమే తొపుడు బండ్లపై అమ్ముకుంటు బతుకు బండి సాగిస్తున్నామని వారు వెల్లడించారు. జిహెచ్ఎమ్‌సి అధికారులకు చిత్త శుద్ధి ఉంటే వ్యాపారం పేరుతో దుకాణ సముదాయాల ముందు టెంట్లు వేసుకొని దందా చేస్తు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సమస్యల పేరుతో చిరు వ్యాపారుల పొట్ట కొద్దని వారు కోరారు. ఉపాది కోల్పోవడతో గురువారం వనస్థలిపురం రైతు బజార్ ముందు తమ వ్యాపార సముదాయాల వద్ద భైఠాయించిన స్ట్రీట్ వెండర్స్ తాము 40 ఏండ్లుగా ఇక్కడే ఉంటు ఇక్కడే జీవనం సాగిస్తున్నామని తమకు ఇక్కడే పండ్లు, పూలు అమ్ముకునే అవకాశం కల్పించాలని, ట్రాఫిక్ సమస్య పేరుతో తమ కుటుంబాలను రోడ్డున పడేయ వద్దని వారు వేడుకుంటున్నారు.

**నోటీసులు ఇచ్చి పై అధికారుల ఆధేశాల మేరకు కూల్చి వేతలు ...** వనస్థలిపురం రైతు బజార్ చౌరస్తాలో రోడ్డుపై అక్రమంగా చిరు వ్యాపారాలు సాగించడంతో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాలనీల వాసులు ఫిర్యాదు మేరకు జిహెచ్ఎమ్‌సి ఈస్ట్‌జోన్ కమీషనర్ ఆదేశాల మేరకు కూల్చి వేతలు చేపట్టామని ఎల్బీనగర్ సర్కిల్ -4 ఏసిపి ప్రతాప్ వివరించారు. ఫుట్ పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం: కామల్ల ఐలన్న



మౌలాలి, మేజర్ న్యూస్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకమని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న అన్నారు. గౌతం నగర్ డివిజన్ పరిధి లోని జ్యోతినగర్ దోబీ ఘాట్ లో రజక సంఘం కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై, ఆమె విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడరని తెలిపారు. దున్నే వాడికే భూమి కోసం, ఆమె చేసిన పోరాటం చరిత్రలో నిలిచిందన్నారు, చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని చెప్పారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4500 మంది పోరాట యోధులు అమరుల య్యారని, ఆ పోరాట స్ఫూర్తితో గతంలో ఉన్న దోబీ ఘాట్ ను రజకులకు వచ్చే విధంగా రజకులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి బీసీ కులాల ఐక్యవేదిక మద్దతు ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు జి.పాండు, బీసీ కులం ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు బత్తిని నరసింహ గౌడ్, పిట్టల భాస్కర్, పేపర్ శ్రీనివాస్, చుక్క సుధాకర్, జోగు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు ఆర్.సత్య నారాయణ, వి.ప్రవీణ్ కుమార్, కే.శ్రీకాంత్, వి.సతీష్, ఏ.తిరుపతి,ఆర్.యాదగిరి, ఆర్. శంకర్, వివిధ పార్టీల నాయకులు రామ చంద్రం, టీ.యాద య్యగౌడ్, సిద్ధిరాములు, కె.శంకర్ ఏం.బాబు,అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

**★స్వల్పఉద్రిక్తత...** తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్నికణం చిట్యాల ఐలమ్మ జయంతి కార్యక్రమంలో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. ఇక్కడ చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహిస్తామని ముందుగానే జిహెచ్ఎంసి కమిషనర్, మల్కాజిగిరి సిఐలకు సమాచారం ఇచ్చినప్పటికీ, ఎవరో దుండ గులు 100కు డయల్ చేయడంతో పోలీసులు వచ్చి ఈ కార్యక్రమాన్నిఅడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న మల్కాజిగిరి సిఐ, జిహెచ్ఎంసి అధికారులు సంఘటన స్థలానికి వచ్చి చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వడ ంతో సజావుగా ఈ కార్యక్రమం జరిగిందని నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

## వీరనారి ఐలమ్మకు ముద్దగౌని నివాళులు

ఐలమ్మ స్ఫూర్తి నేటి యువతకు ఆచరణీయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ పోరాట మహిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత మంచి సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ సూచించారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరి ంచుకొని ఎల్బీనగర్ చింతల్‌కుంటలోని ఆమె విగ్రహానికి ముద్దగౌని రామ్మోహ న్‌గౌడ్ పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మంచి సమాజ నిర్మాణం కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఆచరణీ యమన్నారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ వేదిక ఉపాధ్యక్షులు జూపల్లి అంజయ్య, చంద్రయ్య, దుర్గయ్యగౌడ్, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం భాస్కర్ రెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు ఎంతో కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకుడు పివీ. భాస్కర్ రెడ్డి అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నగర్ లో పారిశుధ్య కార్మికులుకు రిక్షా లేకపోవడం వల్ల వారి ఇబ్బందులు తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు పివీ. భాస్కర్ రెడ్డి గురువారం కాలనీ పెద్దలు సమక్షంలో వారికి బహుకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బ రంగారావు, బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, తెలుగుదేశం నాయకులు సుంకవెల్లి వీరబాబు, ఎస్సార్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బొబ్బ ప్రసాద్, ఆలూరి వెంకట శేషయ్య, కాలనీ మాజీ ట్రెజరర్ అడిసుమల్లి అజయ్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్సార్ నాయక్ నగర్ పూర్ణచంద్రగుప్త, మహేందర్ రెడ్డి, రాజా రెడ్డి, అవుల శ్రీనివాస్, వెంకటేష్, సోమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోరాట శక్తికి ప్రతీక ఐలమ్మ



**మొదటి పేజి తరువాయి :**

మహిళ పోరాట శక్తికి ప్రతీకగా నిలిచారని, దొరల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటానికి ఊపిరి పోసిన యోధురాలని కొనియాడారు. ఐలమ్మ చూపిన తెగువ, శౌర్యం, ధైర్యం ప్రతి ఒక్కరిలో ప్రేరణ కల్పించిందని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా,అందరూ పేదల అభ్యున్నతి కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు రఘు ప్రసాద్, యాదగిరిరావు, పంకజ, చంద్రకాంత్ రెడ్డి, సీసీపీ శ్రీనివాస్, ఏసీపి సుదర్శన్, డాక్టర్ రాంబాబు, సి పి ఆర్ ఓ మొహమ్మద్ ముర్తుజా అలీ, ఓ ఎస్ డి వేణుగోపాల్, ఏఎంసీ శారద, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



**మొదటిపేజీ తరువాయి...** గురువారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్ లో 1.80 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నాలా బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని నాలాలను ఒక క్రమ పద్ధతిలో ప్రణాళిక బద్దంగా అభివృఎద్ధి చేస్తున్నామన్నారు. నాలాల అభివృఎద్ధి ద్వారా కాలనీలలో నీరు నిల్వ ఉండకుండా ముంపు తీవ్రతను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మి గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిశోర్ చారి, యేసు, ఆంజనేయులు, రమణారెడ్డి, నజీర్, వెంకటేష్, అజయ్, బొడ్డు వెంకటేశ్వర్ రావు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.నర్సింహా రెడ్డి, సెక్రటరీ మురళీ గౌడ్, సభ్యులు, పి.దుర్గా రావు, సి.లింగం యాదవ్, చంద్రమౌళి, సుదర్శన్, భాస్కర్ గౌడ్, సభ్యులు యాదగిరి బావు, లక్ష్మణ్ బిన్నీ, జి.మల్లేష్, బాంబే శ్రీను, వనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. చర్లపల్లి డివిజన్ కు చెందిన నవీన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి ఆనారోగ్యం భాద పడుతుండటంతో నిమ్స్ ఆసుపత్రిలో ఆత్సవసర చిక్సిత నిమిత్తం సీఎం సహాయనిధి పథకం కింద ఎల్ఓసీ ద్వారా మంజురైన రూ..3 ,25,000 పత్రాన్ని వారి కుటుంభసభ్యులకు స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్,సినీయర్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డిలు అందజేశారు.



గణేష్ నిమజ్జన కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దానం నాగేందర్ , చంద్ర శేఖర్ , మహేష్ యాదవ్ మరియు వంశీకృష్ణ లు పోలీస్ నగర కమీషనర్ సి.వి ఆనంద్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సి.వి. ఆనంద్ కమిటీ సభులను అభినందించారు. **సోమాజిగూడ/మేజర్ న్యూస్:**

## చాకలి ఐలమ్మ వారసులను ప్రభుత్వం గుర్తించాలి

### అరుంధతీయ అనాధ సంక్షేమ సంఘం

హైదరాబాద్/మేజర్ న్యూస్ : తెగువకు,పోరాటానికి,ప్రశ్నించడానికి, ధైర్యానికి చిరునామా చాకలి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తి అని అరుంధతీయ అనాధ లు వృాఎద్ధుల సంక్షేమ సంఘం. వ్యవస్థాపక అధ్యక్షులు. మాతంగి హనుమయ్య అన్నారు గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ట్యాంక్ బండ్ లోని ఐలమ్మ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించిన అనంతరం మాతంగి మాట్లాడుతూ నాటి రజాకార్ సైన్యాన్ని ఎదిరించి వీరోచితంగా అడ్డుకున్న ఐలమ్మ నేటి మహిళలకు అనుసరనీయమనన్నారు.నాడు పురుషులు రజాకార్లను ఎదుర్కొనే ధైర్యం చేయని పరిస్థితుల్లో, ఒక మహిళ వారిని ఎదుర్కోవడం చరిత్ర అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమె వారసులను గుర్తించి ప్రభుత్వం ఉద్యోగాలు నివాస స్థలాలు ఇవ్వాలని మాతంగి డిమాండ్ చేశారు.

## చాకలి ఐలమ్మ పేరుతో అవార్డును ప్రకటించాలి : లోక్ దల్

సైఫాబాద్/మేజర్ న్యూస్: నేటి మహిళలు, విద్యార్థినిలకు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని అవగతం చేసుకోవాలని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పి.వి. రాజ్వశ్వర్ రావు పిలువు నిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వుల్లూరు మాట్లాడుతూ ఐలమ్మ జ్ఞాపకార్థం స్మృాఎతి భవనాన్ని నిర్మించాలని, జనగాం జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని, వారి వారసులను ప్రభుత్వం గుర్తించాలని, ఆమె పేరుతో ఒక అవార్డును. కేవలం విద్యార్థినులకే వర్తించేలా ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇచ్చేలా ప్రకటన చేయాలనీ రాజేశ్వర్ రావు డిమాండ్ చేసారు.

# ఆరోగ్యవంతమైన శిశువు పుట్టుకే లక్ష్యం

- పెరుగుతున్న ఐవీఎఫ్ గర్భధారణలు
- పిండం చికిత్స ద్వారా గర్భాన్ని కాపాడుకోవచ్చు
- అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్స్ ఫీటల్ మెడిసిన్ హెడ్ డాక్టర్ అమిత ఇండెర్‌సెన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆరోగ్యవంతమైన శిశువు పుట్టుకే లక్ష్యమని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్స్ ఫీటల్ మెడిసిన్ హెడ్డాక్టర్ అమిత ఇందర్‌సెన్ తెలిపారు. అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో తన వార్షిక కాన్ఫరెన్స్ అయిన మూడో ఎడిషన్'ఆప్టిమైజింగ్ ఫీటల్ అవుట్ కమ్స్' సదస్సును హోటల్ మారిగోల్డ్, హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిండం చికిత్స ఇది ఆరోగ్యకరమైన బిడ్డను ప్రసవించడానికి సహాయపడుతుందని చెప్పారు. గర్భధారణ సక్సెస్ రేటును పెంచుతుందన్నారు. నవజాత శిశువు జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని తెలిపారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చే రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. అయితే, ఇది రెండు, మూడు గర్భాల పెరుగుదలకు దారి తీస్తుందన్నారు. ఈ అధిక గర్భాలు అనేక సమస్యలకు మూలం అవుతుందన్నారు. కవలలు, బహుళ గర్భాల సందర్భాలలో రక్తం, పోషకాల భాగస్వామ్యంలో అసమతుల్యత కారణంగా అసాధారణతలకు ఆస్కారం ఉందన్నారు. ఈ సమస్యలకు చికిత్స చేయకుండా వదిలేస్తే.. గర్భం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. నిపుణులు ఈ సమస్యను గుర్తించడానికి సన్నద్ధమయ్యారని చెప్పారు. ఈ సమస్యలను గుర్తించిన తర్వాత స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఫీటల్ థెరపీ ఎంపికలు ఆరోగ్యకరమైన పిండాలను రక్షించడంలో సహాయపడతాయని తెలిపారు. రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్, లేజర్ థెరపీ, ఫెటోస్కోపీ సర్జరీ వంటి విధానాల ద్వారా మెరుగుపర్చుకోవచ్చని వివరించారు. పిండాలలో ఒకటి అసాధారణంగా ఉన్న సందర్భాలలో సాధారణ పిండాలను రక్షించడంలో ఆరోగ్యాన్ని నిర్ధారించడంలో సహాయపడతాయన్నారు. ఫెటోస్కోపీ శస్త్రచికిత్స, అందుబాటులో ఉన్న తాజా చికిత్సా ఎంపికలలో పుట్టుకతో వచ్చే డయాఫ్రాగ్మాటిక్ హెర్నియా ఉన్న శిశువులలో ఊపిరితిత్తుల పెరుగుదల, అభివృాఎద్ధిని మెరుగుపరచడానికి పిండం వాయుమార్గంలో ఒక పరికరాన్ని ఉంచడం, పుట్టుకకు ముందు నాడీ ట్యూబ్ లోపాలను సరిచేయడానికి శస్త్రచికిత్సలు చేయడం వంటివి ఉన్నాయని తెలిపారు. ఈ ఈవెంట్ జన్యుశాస్త్రం, నియోనాటాలజీ, ఫీటల్ సూపర్ స్పెషాలిటీల విభాగాల అభిప్రాయాలు ఏకీకృాఎతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

# ఇన్‌క్రెడిబుల్ ఇండియా



హైదరాబాద్, మేజర్ న్యూస్: యుఎఇకి చెందిన జాతీయ విమానయాన సంస్థ ఎతిహాద్ ఎయిర్వేస్ ఈ నెలలో భారత్కు ప్రయాణించి 20 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఎతిహాద్ భారతదేశ వాణిజ్య రాజధాని ముంబైకి 26 సెప్టెంబర్ 2004న విమానాలను ప్రారంభించింది, త్వరగానే 1 డిసెంబర్ 2004న న్యూఢిల్లీని అనుసరించింది. ఎతిహాద్ నెట్వర్క్ తరువాతి దశాబ్దాలలో గణనీయంగా విస్తరించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో జైపూర్, కోజికోడ్, తిరువనంతపురంలకు విమానాలను చేర్చిన తరువాత, ఎతిహాద్ ఇప్పుడు భారతదేశంలోని 11 గేట్వేలకు ఎగురుతుంది. అహ్మదాబాద్, బెంగళూరు, కోల్కతాకు అదనపు విమాన ఫ్రీక్వెన్సీలతో ఈ సంవత్సరం అబుదాబి మరియు భారతదేశం మధ్య సీట్ల సామర్థ్యాన్ని ఎతిహాద్ విస్తరించింది. ఎతిహాద్ ఇప్పుడు భారతదేశానికి వారానికి 50 కంటే ఎక్కువ అదనపు విమానాలను నడుపుతోంది, గత వేసవితో పోలిస్తే, మరింత సౌకర్యవంతమైన బయలుదేరే సమయాలను అందిస్తోంది. అందువల్ల తదుపరి కనెక్షన్లతో మరింత సౌలభ్యాన్ని అందిస్తుంది. ఈ మైలురాయిని పురస్కరించుకుని, ఎతిహాద్ ఎయిర్వేస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆంటోనాల్డో నెవ్స్ ఇలా అన్నారు: భారతదేశం ఎతిహాద్కు వ్యూహాత్మకంగా ముఖ్యమైన మార్కెట్ మరియు ఈ అద్భుతమైన దేశానికి 20 సంవత్సరాల విమాన ప్రయాణాన్ని జరుపుకుంటున్నందుకు మేము చాలా గర్వపడుతున్నాము. యువ మరియు ప్రతిష్టాత్మకమైన ఎతిహాద్ 2004లో ముంబైకి విమానాలను ప్రారంభించినప్పుడు, ఇది ఎతిహాద్ యొక్క 8వ గ్లోబల్ డెస్టినేషన్ మరియు అప్పటి నుండి మేము 2030 నాటికి 125 గమ్యస్థానాలకు అందించాలనే లక్ష్యంతో 80 గమ్యస్థానాలకు విస్తరించాము.

# గీతంలో పైలట్ శిక్షణ కార్యశాల,
# ఫ్లైట్ సిమ్యులేటర్‌పై శిక్షణ ఇచ్చిన కెప్టెన్ విగో



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో ఫ్లైట్ సిమ్యులేటర్‌పై ఒకరోజు పైలట్ శిక్షణా కార్యశాలను గురువారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, శిక్షకునిగా స్పేస్ జెన్ సీఈవో కెప్టెన్ విగో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్–కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల మాట్లాడుతూ, పైలటింగ్ సిస్టమ్స్ లో అనుభవం గడించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏరోస్పేస్ లోని ప్రతి విద్యార్థీ కనీసం ఒక నెల నుంచి మూడు నెలల వరకు ఇంటర్న్ షిప్ లేదా పరిశ్రమ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని స్వీయ అనుభవం గడించాలని సూచించారు. విద్యార్థులకు అనువైన పరిశ్రమలను గుర్తించి, వారితో సంప్రదింపులు జరిపి, విలువైన శిక్షణావకాశాలను పొందాలన్నారు. అందుకు అవసరమైన సహకారాన్ని తాము అందిస్తామని భరోసా ఇచ్చారు. గీతమ్, హైదరాబాద్ లో ఏరోనాటికల్ సొసైటీ విద్యార్థి విభాగాన్ని ప్రారంభించాలని, అందుకు అవసరమైన రుసుములు సంస్థాగతంగా చెల్లిస్తామని విద్యార్థుల హర్షధ్వానల మధ్య హామీ ఇచ్చారు. పరిశ్రమ,విద్యా సంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంతో పాటు, ఔత్సాహిక ఏరోస్పేస్ ఇంజనీర్ల కెరీర్ అవకాశాలను మెరుగుపరచే లక్ష్యంతో తాను ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు కెప్టెన్ విగో తెలియజేశారు. ఈ రంగంలో ఆచరణాత్మక అనుభవం ప్రాధాన్యాన్ని వివరిస్తూ, తమ అకాడమీలో శిక్షణ పొందిన వారిలో 400 మంది వరకు పైలట్ గా ఎంపికయ్యారని, ఇటీవలి పాసింగ్ అవుట్ పరేడ్ లో ఇరవై మంది తమ విద్యార్థులున్నట్టు చెప్పారు. ఫ్లైట్ సిమ్యులేటర్ ను పరిచేయించడంలో కెప్టెన్ విగో గీతం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విమానం నిలిపిన ప్రదేశం నుంచి పైకి ఎగిరే వరకు మొత్తం ప్రక్రియను వివరించారు. విమానాన్ని నియంత్రించడం,ఎత్తులో ప్రయాణిస్తూ చేసే విన్యాసాలు, గాలిలో ఉండగానే ఇంజన్ ఆపి డిప్ స్టిక్ ల్యాండింగ్ చేయడం వంటివి చేసి చూపి, ఫ్లైట్ సిమ్యులేటర్ అనుభవాన్ని విద్యార్థులకు కల్పించారు.తమ ఏరోనాటికల్ సొసైటీ ఆధ్వర్యం లో గీతం ఏరోస్పేస్ విద్యార్థులను ఎయిర్ ఇండియా, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, భారత వైమానిక దళం స్టేషన్ల సందర్శన ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ సందర్శనతో పాటు అక్కడి పైలట్లతో ముఖాముఖి సంభాషణ ను కూడా ఏర్పాటు చేస్తామని,విమాన నియంత్రణ ,ల్యాండింగ్ పద్ధతులు, పారాచూట్ ద్వారా అధిక వేగాన్ని తగ్గించి,సులువుగా ల్యాండింగ్ చేయడం వంటివి స్వయంగా చూసే ఏర్పాటు చేస్తామన్నారు.తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ.అక్తర్ ఖాన్ అతిథులను స్వాగతించి, ఈ రంగంలో పైలట్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి బాధ్యతలను వివరించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్.కిషోర్ కుమార్ వందన సమర్పణతో ఈ కార్యశాల ముగిసింది.



## ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి

కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26): మండల పరిధిలోని బోదునం పల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించిన గ్రామ యువకులు మాట్లాడుతూ... భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోస నిజాం నిరంకుశ పాలనపై ఉక్కు పాదం మోపి, ,పీడిత ప్రజల బానిస సంకెళ్లు తెంపి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ అని అన్నారు.జయంతి సందర్భంగా ఆమెకు ఇవే మా జోహార్లు. ఆ ధీరవనిత పోరాట పట్టిమ నేటి మహిళా లోకానికి ఆదర్శం.

## ప్రభుత్వ టీచర్ల పట్ల .. విద్యాశాఖ వివక్షతను మానుకోవాలి

- ఎంఈఓ పోస్టులను జడ్పీ స్కూల్ టీచర్లకు అప్పగించడాన్ని నిరసిస్తున్నాం
- ఈ విధానం కోర్టు ధిక్కరణ కిందికి వస్తుంది
- ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం నేతలు .

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గౌట్ టీచర్లను కాదని జిల్లా పరిషత్ టీచర్లకు ఎంఈఓ లుగా బాధ్యతలను అప్పగించడం పట్ల ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం (జి టి ఏ) రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిమేరోజు బ్రహ్మచారి లు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు గురువారం తమ రాష్ట్ర కార్యాలయము నుంచి విడుదల చేసిన లేఖలో, విద్యాశాఖ గౌటు టీచర్ల పట్ల చూపుతున్న వివక్షతను మానుకోవాలని, లేకుంటే కోర్టు ధిక్కరణ (కాంటెంట్ ఆఫ్ కోర్టు ఆర్డర్) కిందికి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 600 మండలాలకు ఎంఈవోలుగా జడ్పీ స్కూల్ టీచర్లను నియమించడం సహేతుకం కాదన్నారు. గౌట్ టీచర్లకు దక్కాల్సిన ఎంఈఓ పోస్టులను జడ్పీ స్కూల్ టీచర్లకు అప్పగించడం, తమ పట్ల వివక్షత అవుతుందని అన్నారు. గతంలో ఒక జడ్పీ టీచర్ కు 5 మండలాల బాధ్యతలు అప్పజెప్పిన విద్యాశాఖ ,ప్రస్తుతం ఒక మండలానికి ఒక జడ్పీ టీచర్ ను ఎంఈఓ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సర్కులర్ జారీ చేయడం విద్యాశాఖ తమ పట్ల వివక్ష చూపడమే అవుతుందని ధ్వజమెత్తారు. కనుక విద్యాశాఖలో గౌట్ టీచర్ల పట్ల జరుగుతున్న ఈ వివక్షతను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ ఈ విధానానికి స్వస్తి చెప్పి గౌట్ టీచర్లకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT COURTS, AT: L.B. NAGAR
O.S. No. 408 OF 2024
Between:
1. SankepallyRamadevi,
2. SankepallyRamu,
3. DahagamSharada,
4. SankepallyShyamu. …Plaintiffs
AND
1. The Tahsildar, Saroornagar Mandal,Ranga Reddy District.
2. All Concerned. …Defendants
TO
ALL CONCERNED
Please note that, the above named plaintiffs have filed a suit in O.S. No. 408 of 2024 seeking declaratory relief to declare them as legal heirs of the deceased Late. S. Bhaskar Rao with respect to Schedule Property. Any person or persons having any objection with regard to above claim shall appear before the above court at 10:30 A.M. on 15-10-2024 either in person or through an advocate. Otherwise the matter will be decided as per law.
SCHEDULE OF PROPERTY
All that the piece and parcel of House bearing H.No.3-14-137, Plot No.35, in Survey No.25, admeasuring 300.00 Sq. Yds. Or 250.83 Sq.Mtrs., Ward No.3, Block No.9, Situated at Shailjapuri Colony, Mansoorabad, L.B. Nagar, Saroornagar Mandal, Ranga Reddy District under GHMC L.B. Nagar Circle and bounded by: North: Plot No.34; South : Plot No.36;; East :Plot No.30 & 31; West :30' Wide Road.
# By the order of Court #
(SRIKAR PASULA)
Advocate,
Off: Flat No.G1, Sri Sai Apts., Opp: GBR Hospital, Prabhath Nagar, Chaitanyapuri, Hyderabad - 500060.
Cell : 92477 66688.

# జనసేనానికి మద్దతుగా తెలంగాణ జనసైన్యం మౌన దీక్ష

- వైఎస్ఆర్సిపి పాలనలో తిరుమల అపవిత్రమైంది
- లడ్డు కల్తీ కల్తీ జరిగిందనేది వాస్తవం
- 28న జగన్ తిరుమలకు తన శ్రీమతితో వెళ్ళాలి
- దేవుడి సొమ్ము తిన్నోళ్లు, చరిత్రలో బాగుపడలేదు
- జాతీయస్థాయిలో సనాతన బోర్డు ఏర్పాటు చేయాలి
- పవన్‌కు మద్దతుగా తెలంగాణ జనసేన మౌన దీక్ష
- హిమాయత్ నగర్ టీటీడీలో జనసైనికుల మౌన దీక్ష
- తెలంగాణ రాష్ట్ర జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏపీకి చెందిన గత ముఖ్యమంత్రి జగన్ పాలనలో పవిత్ర తిరుమల అపవిత్రమైందని, స్వామి వారి లడ్డు ప్రసాదం సైతం పూర్తి కల్తీ జరిగినట్లుగా నిర్ధారణ అయినా నేపథ్యంలో హిందూ సనాతన ధర్మ పరిరక్షణకు జాతీయస్థాయిలో సనాతన బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన అధ్యక్షుడు శంకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గురువారం లిబర్టీ సమీపంలోని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు చేసిన అనంతరం దేవాలయ ప్రాంగణంలో నేతలు, కార్యకర్తలతో కలిసి మౌన దీక్షను చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి,, జనసేన వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా తెలంగాణ లోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన జనసేన కార్యకర్తలతో కలిసి మౌన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు ,కార్యకర్తలు సనాతన ధర్మాన్ని పరిరక్షించాలి అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. దీక్షకు ముందు శంకర్ గౌడ్ మాట్లాడుతూ... ఈనెల 28న తిరుమలకు వెళ్తాను అన్న జగన్ తన సతీమణి భారతితో కలిసి వెళ్లాలని డిమాండ్ చేశారు. పవిత్రతకు మారుపేరుగా నిలిచిన తిరుమల పుణ్యక్షేత్రం వైయస్సార్సీపీ పాలనలో టూరిస్ట్ కేంద్రంగా మారిందని ఎద్దేవ చేశారు. వారి పాలనలో తిరుమల అభివృాఎద్ధి అంటే టికెట్ ధర పదివేలకు పెంచడం, లడ్డూని కల్తీ చేయడం అని ధ్వజమెత్తారు. దేవుడు సొమ్ము తిన్న వారు చరిత్రలో బాగుపడలేదని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తుల మనోభావాలను జగన్ గాయపరిచాడని ఆవేదన చెందారు. సనాతన ధర్మ పరిరక్షణకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డిమాండ్ మేరకు జాతీయస్థాయిలో సనాతన బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురేందర్ రెడ్డి ,దామోదర్ రెడ్డి ,రమేష్, శంకరాచారి ,పుష్పలత, రమేష్ రెడ్డి, రాజారాం, ఇతర యువజన, విద్యార్థి ,మహిళా నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి వనస్థలిపురం భక్త సమాజం చేయూత

## నిత్యావసర సరుకులు అందజేసిన సామాజిక కార్యకర్త సిహెచ్.వి.ఆర్.కె మూర్తి దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యత అందులో భాగంగా సమాజంలోని ఆధ్యాత్మిక వేత్తలు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు సమాజానికి తమ వంతు సహకారం అందిస్తున్నారు. అందులో భాగంగానే సామాజిక కార్యకర్త, ఆధ్మాత్మిక వేత్త, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహె చ్.వి.ఆర్.కె మూర్తి దంపతులు తమ వంతు సామాజిక సేవను చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి తమ వంతు సహాయంగా 25 కేజీలో బియ్యం అందజేశారు. హయత్‌నగర్ డివిజన్ వీరన్నగుట్ట వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన సేపూరి జంగాచారి దాదాపు నాలుగేళ్ల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో భార్య లక్ష్మి తన భర్తను ఆసుపత్రులకు తిప్పడంతో పాటు కుటుంబ పోషణ కోసం కష్ట పడుతుంది. విషయం తెలుసుకున్న సిహెచ్.వి.ఆర్.కె మూర్తి - వాణి దంపతులు వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో తమ వంతుగా లక్ష్మికి నిత్యావరసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగానే పేద కుటుంబం పరిస్తితులు తన దృష్టికి రావడంతో తన వంతుగా సామాజిక కార్యకర్తగా, సామాజిక బాధ్యతగా తన వంతు సహకారం అందజేశానన్నారు. సేవ చిన్నదైనా ఇతరులకు ఉపయోపడే విధంగా సహాయం అందజేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం ప్రముఖులు వి.వి శాస్త్రి, ప్రముఖ ప్రజా సేవకులు చిట్టి బాల నాగేశ్వర్‌రావు, ఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ కార్యవర్గ సభ్యులు భాస్కర్, శ్యామ్ ప్రమోద్, మహవీర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమకారిణి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చాకలి (చిట్యాల) ఐలమ్మ యొక్క 129వ జయంతిని పురస్కరించుకొని పార్సిగుట్ట అశోక్ సేవా సంఘం వద్ద జరిగిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారిణి, తొలి భూ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ యొక్క జయంతి వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గత రెండు సంవత్సరాల నుండి జరుపుకోవడం వారిని స్మరించుకోవడం మనం అదృష్టంగా భావించుకొని ఆమె యొక్క ధైర్య సాహసాలతో మంచికి అండగా నిలవాలని చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవిప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు బాలయ్య, శ్రీను, బీజేపీ కన్వీనర్ నాగేష్ రెడ్డి, అధికార ప్రతినిధి ప్రభుగుప్తా, జాయింట్ కిన్నెర దత్తు, అజయ్, బిక్షపతి యాదవ్, శ్రీనివాస్ చారి, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోఠిలో దీన్ దయాల్ చిత్రపటానికి ఘన నివాళి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిజెపి వ్యవస్థాపకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బిజెపి సీనియర్ నాయకులు శైలేంద్ర యాదవ్ ఇతర బిజెపి నాయకులతో కలిసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఇస్సామియా బజార్లో ఆయన మాట్లాడుతూ... దీన్ దయాల్ చూపిన బాటలో మనమంతా నడవాలని కోరారు. ఆయన ఆశయాలు బిజెపి కార్యకర్తలకు, ప్రజలకు మార్గదర్శకాలని గుర్తు చేశారు.



# వీరనారి ఐలమ్మ జయంతి



తెలంగాణప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలు రవీంద్రభారతిలో జరిగాయి. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. –
**ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ కదిరవన్ పలని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టరు లోకల్ బాడీస్ కదిరవన్ పలని అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హైదరాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలెంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ కీలక పాత్రను పోషించారని,తెలంగాణ పౌరు షాన్ని, పోరాటాన్ని,త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మఅని,ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.ఆశన్న,జిల్లా ఏస్సీ సంక్షేమ అధికారి పెరిక యాదయ్య, డి.టి.డబ్ల్యు.ఓ. ఆర్. కోటాజీ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్ ,ఏ.బి.సి.డి.ఎం.లు నర్సింహులు,సంజీవ్,కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్ కమ్యూనిటీ హాల్ ప్రైవేట్ వ్యక్తులకు అడ్డాగా మారింది




సీతాఫలమండి, మేజర్ న్యూస్: పేదల ఓసం నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రైవేట్ వ్యక్తులకు ఆదాయ వనరులుగా మారింది. కోట్ల రూపాయలు వెచ్చించి జీహెచ్ఎంసి నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రైవేట్ వ్యక్తులు అడ్డాగా చేసుకొని ఇష్టానుసారంగా రేట్లు నిర్ణయించి ప్రైవేట్ వ్యక్తులు వ సూళ్లకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ హాల్, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కాకుండా ప్రైవేట్ వ్యక్తులు అడ్డాగా చేసుకొని ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తునానరు. మాజీ ఉప సభాపతి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గ పరిధిలోని పేద ప్రజల శుభకార్యాలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో కోట్ల రుసుము ప్రజాధనం వెచ్చించి కమ్యూనిటీ హాల్‌ను నిర్మాణం చేసారు. జీహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్‌లో శుభకార్యాలు చేసుకుందామని వస్తున్న పేదలకు అక్కడ ధరలు చూసి మతిపోతుంది. టెంట్ హౌస్ సామాన్లు, వంట సామాన్లు ఇతరత్రా సామాగ్రికి పెద్ద మొత్తంలో ధరలు నిర్ణయించడంతో పేదలు అవాక్కవుతున్నారు. ప్రైవేట్ వ్యక్తులు నిర్ణయించిన దర లకు ఒప్పుకుంటేనే ప్రభుత్వ కమ్యూనిటీ హాల్‌లో శుభకార్యాలు చేసుకోవడానికి అనుమతులిస్తున్నారని స్థానికులు చెపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పేదలకు తక్కువ ధరలలో శుభకార్యాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో...పారిశుధ్య కార్మికులకు రైస్ బ్యాగ్స్ పంపిణీ

## సామాజిక సేవా కార్యక్రమాలలో విస్తృతంగా నిర్వహించాలి : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ శ్రేణులు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృఎతంగా, మరింత ఉత్సాహంగా నిర్వహించడం నిజంగా అభినందనీయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ వుట్టిన రోజు వురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలువు మేరకు ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 'సేవ పక్వాడ' కార్యక్రమం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా బుధవారం రాత్ర బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్ ఆధ్వర్యంలో తన స్వంత ఖర్చుతో 'రైస్ బ్యాగ్స్' పంపిణీ చేశారు. ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ చేతుల మీదుగా

జీహెచ్ ఎంసీకి చెందిన 22 మంది పారిశుధ్య కార్మికులకు 'రైస్ బ్యాగ్స్' పంపిణీ చేశారు. అంతకు ముందు ఆయన,పండిట్ ధీన్ ద

యాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి వూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, పలువురికి సభ్యత్వాలు అందచేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన నిర్వాహకుడు జీడి బాలచందర్ గౌడ్ ను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వూర్తిగా విఫలమైందని, దీంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. భవిష్యత్ బీజేపీదేనని, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ శ్రేణులు పార్టీ కార్యక్రమాలతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. నిరంతరం ప్రజలలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృఎషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్ర రావు మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న అభివృఎద్ధి, సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి విస్తృఎతంగా తీసుకుని వెళ్లాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల నుంచి బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని ,దీనిని గమనించి, గతంలో కన్నా అత్యధికంగా బీజేపీ సభ్యత్వ నమోదు చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, వాసంశెట్టి శ్రీనివాస్, బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం అధ్యక్షుడు ఆర్ కె శ్రీనివాస్, మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డివన్ వెంకటేష్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భాను ప్రకాశ్, బీజేపీ జిల్లా కార్య దర్శి రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు చింతకుంట విఠోభా, ధనుంజయ, మడిపడిగ జగదీష్ గౌడ్,ఓం ప్రకాష్, ఆనంద్ బాగ్ డివిజన్ నాయకులు శ్రీ హర్ష, శ్రీనివాస్ ముదిరాజ్, లవ కుమార్, బాలరాజు ముది రాజ్, ఆనంద్ గౌడ్, శివ కుమార్, మహావీర్, లీలమ్మ, బబిత, సబిత,రాధ, సులోచన, సాధన, రేవతి, అరుణ, పద్మ పాల్గొన్నారు.



# గిన్నీస్‌లో హ్యాట్రిక్ సాధించిన బెజవాడ శిరీష!



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : మూడు సార్లు గిన్నీస్ రికార్డు లో తన పేరునమోదు అయ్యేలా కృషి చేసారు బె జవాడ శిరీష. విశాఖ పట్నంలో పుట్టిన శిరీష హైదరాబాద్‌లో ప్రస్తుతం నివాసం ఉంటున్నారు. మైలారు సీతారాం ప్రసాద్, ఇందిరాదేవిల సుపుత్రిక శిరీష. సమాజ సేవకురాలిగా తన వంతుగా కృషిచేస్తున్నారు. హస్తకళల్లో అభిరుచి. క్రోషెట్ లో నైపుణ్యాన్ని 2020లో మహిళా మనో వికాస్ ఫేస్ గ్రూప్ ఇచ్చిన స్ఫూర్తి తో పెంచుకున్నారరు శిరీష. (1) 2022లో క్రోషెట్‌తో 4684 కాప్‌తు తయారుచేసి గిన్నీసు వరల్డ్ రికార్డు సాధించారు. '(2)2023లో 2719 పోంచెస్ తయారు చేసి రెండోసారి గిన్నీసు వరల్డ్ రికార్డు సాధించారు.(3) 2024లో 58112 గ్రాని స్క్వేర్స్ తయారు చేసి మూడో గిన్నీసు రికార్డు హ్యాట్రిక్ కొట్టారు.మహిళా మనోవికాస్ వ్యవస్థాపకులు మాధవి సూరిభట్ల , తన కుటుంబసభ్యులు బెజవాడ నగేశ్,శ్యాంసుందర్, వెంకట్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తను నేర్చుకున్న కళలనుఆమె ఆన్‌లైన్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు.

## జూబ్లీహిల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సేవకుల సదస్సు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జూబ్లీహిల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కమిటీ వారు ఘనంగా సేవకుల సదస్సు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బీజేఆర్‌నగర్‌లో ఉన్న పెనూయేలు ప్రార్థన మందిరంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ కుటుంబాల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి మా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం అపా.డా. జాషువా పట్టాభి ఆద్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ ఫౌండర్ రెవ.టి.కృపాసన్నిధి, సభ్యులు గోనె సోలోమన్ రాజ్, ప్రసాద్ చౌదరి, మోహన్‌బాబు యేలేటి, అడ్వకేట్ సుధీర్ చాట్ల, కన్వీనర్ వై.వి. ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా నగర్ బస్తి వాసులకు పక్కా గృహాలు ఇవ్వాలి

## కలెక్టర్‌కు విన్నవించుకున్న పేదలు. సి. పి. ఐ, నాయకులు



హైదరాబాద్/మేజర్ న్యూస్ : గత 18సంవత్సరాలనుండి ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న తమకు ప్రభుత్వం పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అక్కడ మౌలిక సదుపాయలు కల్పిచాలని గురువారం లకిడికా పూల్ లోని హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఆర్డీవో. ప్రజా భవన్ అధికారులకు ముషీరాబాద్, లోయర్ ట్యాంక్ బండ్, అంబేద్కర్ భవన్. సమీపంలో లోని అన్నానగర్ బస్తివాసులు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముషీరాబాద్ సి . పి.ఐ కార్యదర్శి చెట్టుకింద శ్రీనివాస్ మాట్లాడుతూ..... గోశాల సమీపాన గల మారుతినగర్, అన్నానగర్ బస్తీలో పేద, దళిత, బలహీనవర్గాలకు చెందిన 20 కుటుంబాలు గత18 సంవత్సరాలుగా నివసిస్తున్నారని. వారికి పక్కా గృఎహాలు లేక, కనీస సౌకర్యాలు లేక దుర్భరమైన జీవితాన్ని గడువుతున్నారని.ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వీరికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయం లో సోషియల్ ఎకనామిక సర్వేను 2008 సంవత్సరంలో నిర్వహించారని, వారు నివసిస్తున్న భూమిలో ప్రభుత్వం పక్కా గృఎహాలు నిర్మించి ఇవ్వాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయం లో పలు మార్లు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా నేటివరకు ఫలితం లేకపోయిందని.విచారం వ్యక్తం చేశారు. నేటి కైనా తమకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చి, పక్కా గృఎహాలు, ఇందిరమ్మ పథకం క్రింద నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో. బస్తివాసులు పోచారం శివమ్మ.అలిగే మంజుల కే.బాలమణి. కట్ట అరుణ.బాలనర్సమ్మ. దప్పు లక్ష్మి .. మంజుల.. సుజాత. బుజ్జి. మహేష్.. ధర్మపురి తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్దతులతో మెరుగైన వైద్య చికిత్సలు
## – కాలేయ వైద్య నిపుణులు టామ్ చెర్యన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వైద్యరంగంలో అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక పద్ధతులతో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించ గలుగుతున్నామని సౌత్ ఏషియన్ లివర్ ఇన్స్టిట్యూట్ లివర్ స్పెషలిస్ట్ టామ్ చర్యన్ అన్నారు. బంజారాహిల్స్ లోని ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు తేజస్వి, అరుణ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఎర్లీ రికవరీ ఆఫ్టర్ సర్జరీ () ప్రోటోకాల్ పద్ధతిలో తమ ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పద్ధతిలో రోగి అత్యంత వేగవంతంగా సాధారణ స్థితికి చేరుకుంటాడని చెప్పారు. దీని వల్ల రోగికి వైద్య వ్యయం తగ్గుతుందన్నారు. పాత విధానం లో లివర్ శస్త్ర చికిత్స నిర్వహిస్తే సుమారు 20 రోజులు అనంతరం డిశ్చార్జ్ చేసేవారని కానీ తమ ఆసుపత్రిలో చికిత్సలు పూర్తిచేసిన తరువాత రోగి వైద్యం చేసిన తర్వాత ఏడు నుంచి ఎనిమిది రోజుల్లోనే రోగులను డిశ్చార్జ్ చేస్తున్నట్లు చెప్పారు. ఇది ఆధునిక చికిత్స పద్ధతి వల్లే సాధ్యం అవుతుందని అన్నారు. లివర్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదిస్తే శాస్త్ర చికిత్స వరకు వెళ్లకుండా సాధారణ స్థితికి కూడా రావచ్చని అన్నారు.ఆధునిక వైద్యం ద్వారా రోగులకు ఖర్చు ను అదా చేయడం తో పాటు , మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యం తో తాము పని చేస్తున్నట్లు డాక్టర్ చెర్యన్ తెలిపారు.

# ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

## 58 రోజులకు రూ 2,87,386 ఆదాయం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పట్టణ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి హుండీని లెక్కించారు. ఎండోమెంట్ పర్యవేక్షణాధికారి కర్క మోహన్ రెడ్డి సమక్షంలో, భక్తులు సమర్పించిన స్వామి వారి కానుకల హుండీని లెక్కించగా 58 రోజులకు గాను రూ 2,87,386 (రెండు లక్షల ఎనభైఏడువేల మూడు వందల ఎనభై ఆరు) ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణాధికారి ఏ బీ రవీంద్ర రెడ్డి తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు, అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు, కొండపాక వేణుగోపాలా చార్యులు, క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్, రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మకర్తలు, రత్నా కర్,గణేష్ (కన్న), రవీందర్, భక్తులు రత్న మాల, రత్న మాణిక్యం, సూర్యకుమారి, సుధారాణి, జయశ్రీ, రేణుకా, సుబ్బారావు, బుచ్చిబాబు, పద్మజ, కె వీ ఎస్ ప్రసాద్, గిరిధర్ రావు, కె.పద్మ , కె.నాగేశ్వరరావు, సత్యవాణి, మీనాక్షి, ప్రభ,



రేణుకా, వసంత, ఏ.పద్మ, వర లక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి మంజుల, తనూజ , కృఎష్ణారెడ్డి, అనుసూర్య, గాంధీ, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం రజాకార్లపై రాజీ లేని పోరాటం చేసిన చాకలి ఐలమ్మ

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ



మౌలాలి, మేజర్ న్యూస్: నిజాం రజాకా ర్లపై రాజీ లేని పోరాటం చేసి, తెలంగాణ నుంచి వారిని తరమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ అని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ అన్నారు. గురువారం తెలంగాణ యువజన రజక సంఘం మల్కాజిగిరి కమిటీ ఆధ్వర్యంలో సఫిల్ గూడ మినీట్యాంక్ వద్ద జై శ్రీరాం కిరణ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమానికి ఆమె హజరై చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మహిళా చైతన్యానికి ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీకె మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆనాటి కాలంలో ఆమె జమీందార్, జాగిర్దారి వ్యవస్థలకు వ్యతిరేకం గా పోరాడని తెలిపారు. ఆనాడే ఆమె ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నినాదమెత్తి ఆ పోరాటం లో ఉవ్వెత్తున నిర్వహించారని ఆమె చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, గీతమూర్తి, జిల్లా కో కోశాధికారి జీడి.బాల చందర్ గౌడ్, రామకృష్ణ, ఉడతా నవీన్, ఓం ప్రకాష్, రిత్విక్, గణేష్ ముదిరాజ్,కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీడి నవీన్ గౌడ్, ముబాసిరుద్దీన్, ప్రవీణ్, టీడీపీ నాయకులు వగ్గు చంద్రశేఖర్, కరణం గోపి, ఆర్ ఎస్ఎస్ సంఘం పెద్దలు జగదీష్, రాజి రెడ్డి, నర్సింగ్ రావు, బీసీ సంఘం పెద్దలు కృష్ణమూర్తి, బత్తిని నరసింహా గౌడ్, ధనుంజ య్, జగదీష్ ,గణేష్ ముదిరాజ్, మద్ది వెంకటే ష్ , జ్యోతినగర్ దోబిఘాట్ అధ్యక్షుడు పండు, మహీంద్రాహిల్స్ ధోబిఘాట్ సంఘం అధ్యక్షు డు నాగేష్, రజక సంఘం సభ్యులు రమేష్, దుర్గా ప్రసాద్, భగవాన్, నాగరాజు,అరుణ్, రవి, దత్తు, బాలరాజ్, లక్ష్మణ్, కొండన్న,గిరి, రామాంజనేయులు, డి.మహేష్, రాజేష్ , సురేష్, జగదీష్ బాబు, పెద్ద బాలరాజు, సత్యనారాయణ, సఫిల్ గూడా ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ జయంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ లో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ -1 గ్రంథపాలకురాలు శ్రీమతి చంద్రకళ , సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ -1 గ్రంథపాలకుడు జి.మధన్ మోహన్ హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ సెక్షన్ సిబ్బంది, సిటీ సెంట్రల్ లైబ్రరీ సిబ్బంది, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో పాల్గొన్న క్రిస్టియన్‌లకు పది వేల పెన్షన్ ఇవ్వాలి

## తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ చైర్మన్, పాస్టర్ జిలుకర రవికుమార్ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన క్రిస్టియన్లకు నెలకు పదివేల పెన్షన్, 200 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణ ఖర్చును రాష్ట ప్రభుత్వం భరించాలని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పాస్టర్ జిలుకర రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సులో క్రీస్తు పరమైన పాటలు, స్తోత్రాలు, సందేశాలతో పాస్టర్లు సదస్సును హోరెత్తించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, గౌరవ అతిథులు రాష్ట్ర చైర్మన్ మేకల సారయ్యలతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన క్రిస్టియన్ జేఏసీ సభ్యులకు గత పదేళ్లుగా ఎటువంటి ప్రతిఫలాలు దక్కలేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను క్రిస్టియన్ జేఏసీ సభ్యులకు ప్రత్యేకంగా వర్తింపు చేయాలని కోరారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఖర్చు అయ్యే 12 లక్షల సైతం ప్రభుత్వం అందజేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను తాము హర్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిస్టియన్ జేఏసీ సభ్యులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 33 జిల్లాల నుంచి తరలివచ్చిన క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు తమ డిమాండ్ల తో కూడిన ప్లకార్డులను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ సమావేశంలో మాజీ డిజిపి కూచివూడి బాబురావు, డాక్టర్ బిషప్ భాస్కర్ మూలకాల, వి సోమయ్య ,బిషప్ వీరాజీ పాంట ఇజ్రాయిల్ ,చిలుక మల్లేశం, డాక్టర్ ఎస్తర్ రాణి ,డాక్టర్ చిలుక భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

## -100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఏఈ, కాలనీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ సీ-బ్లాకులో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటైంది. కాలనీ సంక్షేమ సంఘం వారు చేసిన వినతి మేరకు డీఈ నరేందర్‌రెడ్డి ఇటీవల 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశారు. అయితే కొత్తగా మంజూరైన ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏఈ తిరుపతిరావుతో కలిసి కాలనీ నేతలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కాలనీ నేతలు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, సంక్షేమ సమితి సభ్యులు హరిత, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు అనుబంధంగా గోశాలలు ఏర్పాటు చేయాలి

## గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, ప్రేమ్‌చంద్



హైదరాబాద్/మేజర్ న్యూస్: దేశ వ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు అనుబంధంగా గోశాలలు ఏర్పాటు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. షిర్డీ సాయిబాబా సేవా సమాజ్ నిర్వహిస్తున్న గోశాలకు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, సమర్పన్ ఆధ్వర్యంలో గురువారం గోవులకు పశుగ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా కాచిగూడలోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో మహేష్ అగర్ వాల్ మాట్లాడుతూ దేవాలయాల్లో జరుగుతున్న పూజల్లో, దేవుళ్లకు పెడుతున్న నైవేద్యాలు, భక్తులు అందజేస్తున్న లడ్డూలు, ఇతర ప్రసాదాలు పూర్తిగా కల్తీమయంగా మారుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తుండటంతో, భక్తులు ప్రసాదాలు తీసుకోవాలంటేనే జంకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన ఆవు పాలు, పెరుగు, నెయ్యి, వెన్నతో పాటు పాల పదార్థాలతో చేసే నైవేద్యాలను దేవుళ్లకు పెట్టాలంటే దేవాలయాల్లో గోశాలలు నిర్వహిస్తే సాధ్యమవుతుందని ఆయన గుర్తు చేసారు. భక్తులకు ఆలయాల నిర్వహణ పట్ల నమ్మకం కల్గి అవసరమైన నిధులను అందజేసేందుకు ముందుకు వస్తారని తెలిపారు. ప్రతి దేవాలయంలో నైవేద్యానికి ఉపయోగించే వస్తువులను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ ప్రతినిధులు ప్రేమచంద్ మునోద్, మంజుల మునోద్, విక్రమ్ బాండక్, గోశాల ప్రతినిధులు రాంకోటేశ్వర్ రావు, చౌకీరాజు, కోటిరాజు, ఆశీన్ సోని, ద్వారక తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం చాకలి ఐలమ్మ

## కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ అని భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఐలమ్మ చిత్ర పటానికి కౌన్సిలర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భౌరంపేట్ లో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని సంగం నాయకులు కోరగా, తన వంతుగా విగ్రహానికి అయ్యే ఖర్చు మొత్తం తానే అందిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చాకలి సంగం నాయకులు చాకలి సత్తయ్య, చాకలి జీతయ్య, చాకలి అశోక్, చాకలి నర్సింహ, చాకలి అంజయ్య, చాకలి రాజు, సంగం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతకు భరోసా సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సీఎం సహాయనిధి పేదల ఆరోగ్య భద్రతకు భరోసా నిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. 129 సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన ఆర్. గణేష్ కు 2 లక్షల రూపాయలు, 132 జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్ కు చెందిన ఎం. వెంకటేశ్వర్లుకు 2 లక్షల రూపాయలు, 130 సుభాష్ నగర్ డివిజన్ కు చెందిన పి. సత్యనారాయణ రాజుకు 3 లక్షల రూపాయలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మంజూరైనా ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆరోగ్య చికిత్స కోసం ఎదురుచూసే నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆరోగ్య భద్రతనిచ్చే ఆపద్బాంధువు అని అన్నారు.

# వై-సన్ చాలెంజ్ విజేతలకు అవార్డుల్ ప్రదానం

● మొదటి స్థానంలో 'డీబీఆర్ ఇన్నోవేటివ్ టెక్', రెండో స్థానంలో 'టీమ్ హెూరస్', మూడో స్థానంలో 'యంత్రం ఎలక్ట్రానిక్స్' నిలిచాయి ● ఈ జట్లకు రూ. 8 లక్షల నగదు అందజేత



హైదరాబాద్, సెప్టెంబరు 26, 2024: పట్టణ్ జీవనాన్ని మెరుపర్చడమే లక్ష్యంగా స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్, సిలికాన్ ల్యాబ్స్ అధ్వర్యంలో వై-సన్ ఛాలెంజ్ నిర్వహించారు. ఈ చాలెంజ్లో నెగ్గిన జట్లకు అవార్డులు అందజేశారు. ఈ వై-సన్ చాలెంజ్ అవార్డుల వేడుకను గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐఐటీ-హెచ్)లో ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో విజేతలను ప్రకటించారు. అనంతరం అగ్రశ్రేణి జట్లకు రూ. 8 లక్షల విలువైన నగదు బహుమతులు అందజేశారు. ఈ పోటీలు వై-సన్ ఆర్ఎఫ్ మెష్ టెక్నాలజీతో స్మార్ట్ సిటీలు, యుటిలిటీలు, హెల్త్కేర్ కోసం అత్యాధునిక పరిష్కారాలకు ఆస్కారం ఇచ్చింది. ఈ పోటీలకు 266 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పది ఫైనలిస్ట్ జట్లను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్లోని విజయవాడకు చెందిన 'టీమ్ డీబీఆర్ ఇన్నోవేటివ్' సహా ఆరు ఎస్ఎంఈలు, విద్యార్థుల జట్లు నాలుగు ఎంపికయ్యాయ్. ఈ ప్రాజెక్టులో స్మార్ట్ డస్ట్బిన్లు, ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ పరికరాలు, సోలార్ ట్రాకింగ్ సిస్టమ్లు, రియల్-టైమ్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్, వేర్హౌస్ మేనేజ్మెంట్ బాట్లు, స్మార్ట్ వ్యవసాయం కోసం వినూత్న మట్టి పర్యవేక్షణ సాంకేతికతలు ఉన్నాయి. వై-సన్ ఛాలెంజ్లో మూడు జట్లు విజయం సాధించాయి. ఈ జట్లకు రూ. 8 లక్షల నగదు అందజేశారు.ఈ చాలెంజ్లో 'డీబీఆర్ ఇన్నోవేటివ్ టెక్' మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఇది తయారు చేసిన 'ఫార్మర్ వాయిస్' ఈ స్థానం దక్కింది. రైతులకు వాయిస్ ఆధారిత పరస్పర చర్యతో వ్యవసాయ ఎల్ఓటీ సొల్యూషన్తో అగ్రస్థానాన్ని పొందింది. నిట్టే మీనాక్షి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజ్కు చెందిన 'టీమ్ హోరస్' రెండో స్థానంలో నిలిచింది. సోలార్ ప్యానెల్ నిర్వహణలో వినూత్న విధానంతో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుంది. 'యంత్రం ఎలక్ట్రానిక్స్' వైర్లెస్ మీటరింగ్ సొల్యూషన్తో గణనీయమైన ప్రభావాన్ని చూపడం ద్వారా మూడో స్థానాన్ని పొందింది. ఈ జట్లను లోపా మిశ్రా జానా (ఐఐటీ హైదరాబాద్లో టీఐహెచ్ఏఎన్ సీఈవో), మల్లికార్జున్ రెడ్డి (వీపీ - ఎల్ఓటీ ఆఫ్ బ్లేజ్ ఆటోమేషన్), ఎంజీపీఎల్ నారాయణ (టీసీఎస్లో మాజీ చీఫ్ సైంటిస్ట్) సహా నిపుణుల బృందం ఎంపిక చేసింది. ఈ ఛాలెంజ్ చివర దశలో పాల్గొన్న వారు తక్కువ పవర్ లీఫ్ నోడ్ (ఎల్ఎఫ్ఎన్) హార్డ్వేర్, వై-సన్ బ్యాక్బోన్ నెట్వర్క్, సిలికాన్ ల్యాబ్స్, సిటీ ఎల్ఓటీ నుంచి సింప్లిసిటీ స్టూడియో వంటి సాఫ్ట్వేర్ ప్లాట్ఫారమ్లను ఉపయోగించి ప్రోటోటైప్లను చక్కగా తీర్చిదిద్దడానికి వర్క్షాప్కు హాజరయ్యారు. ఫైనలిస్టులు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ (పీఓసీ) నిర్మించారు. ప్రాజెక్ట్ బృందం మద్దతుతో ఐఐఐటీ-హెచ్ స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్లో పరీక్షించారు. వారి సిస్టమ్లు లైవ్ క్యాంపస్-వైడ్ వై-సన్ బ్యాక్బోన్ నెట్వర్క్లో విలీనం చేయబడ్డాయి. ఈ సందర్భంగా సిలికాన్ ల్యాబ్స్ ప్రతినిధి శ్రీనివాస దుక్కిపాటి మాట్లాడుతూ ఈ పోటీ వై-సన్ టెక్నాలజీ సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. మరింతగా కనెక్ట్ చేయబడిన నగరాలను ఎనేబుల్ చేసిందన్నారు. ప్రపంచంలో ఉన్న సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న విధానాలు ఉన్నాయన్నారు. ఈ పరిష్కారాలు పట్టణ జీవితంపై శాశ్వత ప్రభావాన్ని చూపగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐఐఐటీ హైదరాబాద్ స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్ చీఫ్ టెక్నాలజీ ఆర్కిటెక్ట్ అనురాధ వట్టెం మాట్లాడుతూ ఈ ఛాలెంజ్ సృాఎజనాత్మకంగా ఆలోచించేలా ప్రేరేపించడమే కాకుండా ఆలోచనలకు జీవం పోసే సాధనాలు, వనరులను అందించిందన్నారు. ప్రోటోటైప్లు అకాడెమియా, పరిశ్రమల మధ్య సహకారం అర్థవంతమైన మార్పును ఎలా నడిపిస్తుందో చెప్పడానికి నిదర్శనమన్నారు. 'టీమ్ డీబీఆర్ ఇన్నోవేటివ్' విజయవాడకు చెందిన ప్రతినిధి మాట్లాడుతూ మా ఆలోచనను ఆచరణీయమైన నమూనాగా మార్చడంలో ఇది చాలా కీలకమైనదన్నారు. ఆలోచనను నిజం చేయడంలో ఇది ఒక ప్రధాన మైలురాయి అన్నారు.'టీమ్ హోరస్' ప్రతినిధి మాట్లాడుతూ సోలార్ తయారీ పరిశ్రమలో వనరుల నిర్వహణను విస్తృాఎతంగా మెరుగుపరచగల పరిష్కారాన్ని అభివృాఎద్ధి చేయడానికి ఈ ప్లాట్ఫారమ్ ఒక అవకాశాన్ని ఇచ్చిందన్నారు.

# పేదల పొట్ట కొట్ట వద్దు

చిరు వ్యాపారులకు ప్రత్నమ్నాయం కల్పించాలి

స్ట్రీట్ వెండర్స్కు అండగా నిలిచిన ఉద్యమ నేత కుంట్లూర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃగత 40 సంవత్సరాలుగా వనస్థలిపురం రైతు బజార్ ముందు పండ్లు, పూలు అమ్ముకుంటు జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులను అక్కడి నుంచి తొలగించడం హేయమైన చర్య అని ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకులు కుంట్లూర్ వెంకటేష్గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బజార్ వద్ద చిరు వ్యాపారుల దుకాణ సముదాయాల తొలగింపు విషయాన్ని తెలుసుకున్న వెంకటేశ్గౌడ్ గురువారం రైతు బాజర్ వద్ద రోడ్డుపై బైఠాయించిన బాధితులను కలిసి సంఘీబావం ప్రకటించారు. పేదల ప్రభుత్వం అంటు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణల పేరుతో చిరు వ్యాపారుల పై జులుం చేయడం హేయమైన చర్య అన్నారు. వనస్థలిపురం తో సహా అన్ని ప్రాంతాల్లో పెద్ద వ్యాపార సముదాయాల ముందు ఆక్రమణలు ఉన్నాయని, అలాంటివి చూడలేని జిహెచ్ఎమ్సికి కేవలం తోపుడు బండ్లపై చిరు వ్యాపారం చేసుకునే వారే కనపడడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే బాధితులకు ప్రత్యామ్నాయం చూపంచి వారి జీవితాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా కుంట్లూర్ వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## రోడ్లమీద పార్కింగ్ చేసిన వాహనాలమీద చాలన్లు విధించిన గోషామహల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ధరవాత్ బాలాజీ



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫుట్పాత్ల ఆక్రమణ,రోడ్లమీద పార్కింగ్లపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ధరవాత్ బాలాజీ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఎస్.ఐ. కె. రామారావు ఆధ్వర్యంలో గురువారం గోషామహల్ అలాస్కా చౌరస్తా ప్రక్కనగల ఆటో ఫైనాన్స్ రోడ్డులో అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేసి, వాహనాదారులకు ఇబ్బంది కలిగిస్తున్న ద్విచక్ర వాహనాలమీద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ధరవాత్ బాలాజీ ఛాలన్లు విధించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ధరవాత్ బాలాజీ మాట్లాడుతూ గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను సృష్టించేవారిమీద కొరఢాను ఝులిపిస్తున్నట్లు, రోడ్లమీద ఏక్కడపడితే అక్కడ ద్విచక్రవాహనాలు,భారీ వాహనాలను పార్కింగ్ చేయడంవల్లనే,ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని,ఈ సమస్యలకు అడ్డుకట్ట వేసేందుకు తమ పోలీసులు పూర్తి దృష్టిని కేంద్రీకరించి, ఆలాంటి వారిమీద కేసులు బనాయించి, ఛాలన్లు విధిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ డి. బాలాజీ తెలిపారు. ఫుట్పాత్ రోడ్లను ఆక్రమించుకోవడంవల్ల,అత్యవసరంగా పనులమీద వెళ్ళె వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని,అందరు మానవతాధృక్పథంతో స్పందించి, ఇలాంటి పద్ధతులకు స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు,ఏ.ఎస్.ఐ.లు,పోలీస్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ ఈ అక్టోబర్లో రిఫ్రజిరేటర్లు, గీజర్లు రూమ్ హీటర్లను ప్రారంభించేందుకు గృహోపకరణాల పోర్ట్ఫోలియో ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వినియోగదారు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో అగ్రగామిగా పేరుగాంచిన సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్, గృాఎహోపకరణాల మార్కెట్లో సరికొత్త జోడింపులను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. వినూత్నమైన మరియు నమ్మదగిన ఉత్పత్తుల ద్వారా దైనందిన జీవితాన్ని మెరుగుపరచాలనే దాని లక్ష్యంతో, సెలెకర్ ఈ అక్టోబర్లో రిఫ్రజిరేటర్లు, గీజర్లు మరియు రూమ్ హీటర్ల యొక్క కొత్త శ్రేణిని విడుదల చేస్తోంది, గృాఎహ అవసరాలను తీర్చే ఆధునిక మరియు సమర్థవంతమైన పరిష్కారాలతో దాని పోర్ట్ఫోలియోను విస్తరించింది.సెల్లెకోర్ 180, 185 మరియు 205 సామర్థ్యాలలో అందుబాటులో ఉన్న కొత్త రిఫ్రజిరేటర్లను విడుదల చేస్తోంది. ఈ రిఫ్రజిరేటర్లు గృాఎహ అవసరాలను తీరుస్తాయి, శక్తి సామర్థ్యం మరియు మన్నికను కలపడం. శక్తి-సమర్థవంతమైన కంప్రెసర్ మరియు కఠినమైన గాజు అరలతో, ఈ రిఫ్రజిరేటర్లు విశ్వసనీయ పనితీరును మరియు పుష్కలమైన నిల్వను అందిస్తాయి, తగ్గిన విద్యుత్ బిల్లులు మరియు శాశ్వత మన్నికను నిర్ధారిస్తాయి.రిఫ్రజిరేటర్లు వోల్టేజ్ హెచ్చుతగ్గులను నిర్వహించడానికి స్టెబిలైజర్-రహిత ఆపరేషన్ను కలిగి ఉంటాయి, అవి సక్రమంగా లేని విద్యుత్ సరఫరా ఉన్న ప్రాంతాలకు అనువైనవిగా ఉంటాయి. అదనంగా, యాంటీ బాక్టీరియల్ రబ్బరు పట్టీ హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది, ఆహారం ఎక్కువ కాలం తాజాగా ఉండేలా చూస్తుందనీ తెలిపారు.

## ఉద్యోగుల అంతర్ రాష్ట్ర బదిలీలను త్వరగా చేపట్టేందుకు చొరవ తీసుకోవాలంటూ ముజీబ్హుస్సేనీకి వినతిపత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఉద్యోగుల అంతర్రాష్ట్ర బదిలీలు త్వరగా చేపట్టేలా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను కోరాలంటూ బుధవారం టి.ఎన్.జి.ఓస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్)కి ఉద్యోగులుకల్సి వినతిపత్రం అందజేశారు. నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ముజీబ్హుస్సేనీనికల్సి విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల ఉద్యోగుల అంతర్ రాష్ట్ర బదిలీలకు అంగీకరించాయని,తెలంగాణ ఉద్యోగులు తెలంగాణకు వస్తారని,ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు వారి రాష్ట్రానికి వెళ్ళుతారని,ఏవ్వరుకూడా ఆందోళన చెందకూడదని ఆయన చెప్పారు.

## మల్లేపల్లి ప్రభుత్వ ఐటిఐలో 5వ విడత వాక్ ఇన్ అడ్మిషన్స్ అండ్ అప్లికేషన్లకు ఆహ్వానం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లోగల ఆధునాతన సాంకేతిక సెంటరీలనందు 5వ విడత వాక్ ఇన్ ఆడ్మిషన్స్లకు ఈనెల 25వ తేదినుంచి 28వ తేదివరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ,తమ కళాశాలలో ప్రవేశంకు అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పుప్పాల జ్యోతిరాణి తెలిపారు. బుధవారం దీనికి సంబంధించిన పోస్టర్ను ఆమె తన కార్యాలయంలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఉపాధి,శిక్షణ శాఖ డైరెక్టర్ హిమలిజాద్ ఉత్తర్వుల మేరకు,ప్రాంతీయ ఉప సంచాలకులు కె. రాజ, సహాయ సంచాలకులు డి.శ్రీధర్ల పర్యవేక్షణ అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. తమ కళాశాలలో నూతనంగా నాలుగు కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు ఎం.బి. కృష్ణా యాదవ్,శ్రీనివాస్, స్వప్నతోపాటు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సేవ ః సమాజసేవకురాలు నర్మదారెడ్డి బృందం ఆధ్వర్యంలో తమ స్వచ్ఛంధసంస్థ ద్వారా పలువురు విద్యార్థులకు నెలకు సరిపడా నిత్యావరసర సరుకులు అందించారు. **-ముషీరాబాద్ , మేజర్న్యూస్**

# రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి



## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 28వ తేదిన హైదరాబాద్ నగరానికి వస్తున్న గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముగారి పర్యటన ఏర్పాట్లను ఎంతో పకడ్బందీగా చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్,రెవెన్యూ,ఆర్. అండ్ బి.,వైద్య ఆరోగ్య శాఖ,ఫైర్,అటవీ,విద్యుత్ తదితర శాఖల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను ఏకద్భందీగా పూర్తి చేయాలన్నారు. ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు ,శాంతిభద్రతలు,ట్రాఫిక్ బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్,ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. తగినన్ని అగ్నిమాపక పరికరాలను, సేవలను అందుబాటులో ఉంచాలని,అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను,పటిష్ట బారికేడింగ్‌ను ఏర్పాటు చేయాలని ఆర్. అండ్ బి. అధికారులను ఆదేశించారు. ఈఏర్పాట్లన్ని శుక్రవారం రోజు మధ్యాహ్నం మూడు గంటలవరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్ళను,మరో 4 ఫుడ్,మీడియా సెంటర్,ఇతర స్టాళ్ళను పరిశీలించారు. ఈ సమావేశంలో రాష్ట్రపతి నిలయం మేనేజర్ రజనీ ప్రియా,జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ ఏ. చౌహాన్,సికింద్రాద్ డివిజన్ ఆర్డీవో దశరథ్ సింగ్,పోలీస్,ఫైర్,ఆర్ అండ్ బి.,అటవీ, రెవెన్యూ,వైద్య,ఆరోగ్య శాఖ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెగించి పోరాడి దొరల వెన్నులో వణుకు పుట్టించిన వీర వనిత చాకలి  ఐలమ్మ

అల్వాల్, మేజర్ న్యూస్ : దొరల దురాగతాల ను ప్రతి ఘటించి తెగించి పోరాడిన విరవనిత ఐలమ్మ అని అణగారిన ప్రజల హక్కుల పోరాటకేమిటి, గద్దర్ అభిమాన సంఘాల అధ్యక్షులు సి. ఎల్. యాదగిరి జజ్జనక కల్లా మండలిలు కొనియాడారు. అల్వాల్ లో గురువారం చాకలి ఐలమ్మ 129 వ జయంతి ని వారు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక విరానారీ, స్వంతంత్ర సమర యోధురాలు చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని, గద్దర్ అభిమానుల సంఘం,గద్దర్ ద శం,అణగారిన ప్రజల హక్కుల పోరా ట కమిటీ, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘ, జజ్జనక కళా మండలిలు స్మరించుకు న్నాయి.. అణిచి వేతకు గురైన తడితా,పిడిత, బడుగు బలహీనవర్గాల తిరుగుబాటు తత్వానికి ప్రతిఘటన పోరాటానికి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారన్నారు.తెలంగాణ సామజిక సాంస్కృతిక, అస్తిత్వ ఉద్యమాలలో స్వయం పాలన కోసం కొనసాగిన పోరాటలో, బహుజను లు భాగస్వామ్యం కావడం



వెనుక ఆమె త్యాగం ఇమిడి ఉంది అని తెలిపారు.. ఐలమ్మ అంకాంక్షలకు అనుకూనంగానే తెలంగాణలో అనేక సంఘాలు బడుగు,బలహీనవర్గాల కోసం ఉద్యమ కార్యా చరణ అమలు చేయాలని కోరుచు న్నాం అని అన్నారు..ప్రభుత్వ కూడ నిరుపేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకొని పని చేయడమే ఐలమ్మకు మనం ఆర్పించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.యల్.యాదగిరి, కే.డి. రమేశ్,జి. రాజయ్య,సి. యల్.కష్ణ,బంటు వెంక టేష్,డోలాక్ విజయ్, వరంగల్ గద్దర్ సంభయ్య, ఏ.అవిలయ్య, నల్లమల్ల మురళి,టి.యాదలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మాదాపూర్‌లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే కీలక ప్రాంతాలను

# పరిశీలించిన సీపీ అవినాష్ మహంతి

మాదాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే కీలక ప్రాంతాలను గురువారం సైబరాబాద్ కమీషనర్ , ట్రాఫిక్ డి.జోయెల్ డేవిస్ తనిఖీ చేశారు.జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్, మాదాపూర్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ట్రాఫిక్ నియంత్రించడానికి అధికారులకు పలు సూచలను చేశారు.ప్రధాన రహదారుల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు వాహనాల రద్దీ అధికంగా ఉంటోందని అధికారులు అంటున్నారు జె ఎన్ టి యు నుండి యశోద రోడ్, సిద్ధి వినాయక్ నగర్, మాదాపూర్ ఎన్ ఐ ఏ సర్వీస్ రోడ్లోని ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , తెలంగాణ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.



## భూమికోసం, భుక్తికోసం దొరల దౌర్జన్యాలను ఎదురించిన 'వీరనారి చాకలి ఐలమ్మ'

- కొనియాడిన కార్పొరేటర్ దేదీప్య
- ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: భూస్వాముల దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి చాకలి ఐలమ్మ అని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని కృష్ణకాంత్ పార్కు వద్ద ఉన్న ఆమె విగ్రహానికి గురువారం కార్పొరేటర్ దేదీప్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో భూమికోసం భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. దౌర్జన్యాలను ఎదురించి నిలిచిన ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌తో పాటు రజక సంఘం నేతలు రాజు రజక, ఎస్.రాజు, బాలు రజక, చిన్న మొగులయ్య, జై శ్రీను, జైరాజు, శివలింగం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ ముదిరాజ్, ఆంజనేయులు యాదవ్, పవన్, సుశీల్, అఫ్సర్, మహబూబ్, గుడిగె సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలో ఎంపిఆర్



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు రామంతాపూర్ చిన్న చెరువు దోభిఘాట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నాయకులు తొఫిక్,బొడ్డుపల్లి కృష్ణ,దానయ్య,బొడ్డుపల్లి రవి,డివిజన్ అధ్యక్షులు రఫీక్,నాయకులు అకారవు అరుణ్,మదారి లింగం,లింగమయ్య,వల్లవు శ్రీకాంత్ యాదవ్,సోమయ్య, నాయకులు ప్రసాద్,మధు,ప్రభాకర్,రాజిరెడ్డి,విజయ్,బాస్కర్ గంగపుత్ర,ఉపేందర్ రెడ్డి,సతీష్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## స్కూల్ గేమ్స్‌ను ప్రారంభించిన విజయారెడ్డి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో షేక్ పేట్, ఖైరతాబాద్ జోనల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ కబడ్డీ, కోకో పోటీలు బోరబండ లో గల డాన్ బాస్కో స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. తదుపరి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు పి.జె.ఆర్ ఫౌండేషన్ టీ– షర్టులను అందజేశారు, కార్యక్రమంలో ఖైరతాబాద్, షేక్ పేట్ జోన్ డీఈఓ తో పాటు విద్యాశాఖ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జి సరోజినీ యాదవ్ మొదటి వర్ధంతి

### కృష్ణ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ ఎగ్జిక్యూ టివ్ నెంబర్ ప్రవీణ్ కుమార్, రమణ యాదవ్ బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్, గణేష్, విగ్నేశ్వర రావు, జితేందర్ కపూర్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



ఆల్వాల్ : హైదరాబాద్ జి. హెచ్. ఎమ్. సి., కార్పొరేటర్ల బృాఎందం స్టడీ టూర్ పేరుతొ అస్సాం లో పర్యటిస్తున్నది. అందులో భాగంగా గురువారం అస్సామ్ ముఖ్యమంత్రి హేమంత్ బిస్వాస్ శర్మ ను ఆల్వాల్ సర్కిల్ 135, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ మర్యాదపూర్వకంగా కలసి, పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఆమె వెంట జి. హెచ్. ఎమ్. సి., హైదరాబాద్ కార్పొరేటర్లు ఉన్నారు.

# ముంబైలో వరల్డ్ సెంటర్ వారి 500వ ఛార్జింగ్ స్టేషన్ ప్రారంభం

▶▶ భారతదేశం యొక్క కీలకమైన ఛార్జింగ్ మౌలిక సదుపాయాల విస్తరణను నడపడం ▶▶ పల్స్ 500 ఛార్జింగ్ స్టేషన్లలో 5,000 ఛార్జింగ్ పాయింట్ల ఇన్‌స్టాలేషన్‌ను పూర్తి చేసింది ▶▶ 95% వద్ద, భారతదేశంలోని ఏ ఇతర ఛార్జింగ్ సర్వీస్ ప్రొవైడర్‌తో పోల్చితే, – దాని నెట్‌వర్క్‌లో అత్యధిక ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లను కలిగి ఉంది ▶▶ ఇందులో టాప్–రేటెడ్ 480 పబ్లిక్ ఛార్జర్ కేటగిరీలో ఉంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ అనంత్ ముఖేష్ అంబానీ, ముర్రే ఆచిన్‌క్లోస్ రోజు మధ్య ఇంధనాలు, మొబిలిటీ జాయింట్ వెంచర్ అయిన – యొక్క 500వ – పల్స్ –ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. –ఛార్జింగ్ స్టేషన్ను ప్రారంభించడం వల్ల ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్, జియో వరల్డ్ ప్లాజా, జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో అతిథులకు యాక్సెస్ లభిస్తుంది, ఇది 5000వ జియో–బిపి పల్స్ ఛార్జింగ్ పాయింట్‌ను ఇన్‌స్టాల్ చేయడం గుర్తుగా ఉంది. భారతదేశంలో.

– దాని –ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్‌ను వేగవంతమైన వేగంతో విస్తరించింది, కేవలం ఒక సంవత్సరంలోనే 1,300 నుండి 5,000 వరకు పెరిగింది. దాని –ఛార్జింగ్ నెట్‌వర్క్‌లో 95% ఫాస్ట్‌ఛార్జింగ్ స్టేషన్లతో కూడినది–పరిశ్రమలో అత్యధికం–కంపెనీ దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన ఛార్జింగ్ నెట్‌వర్క్‌ల స్థాపనకు సాటిలేని పరిశ్రమ–ప్రధాన సమయమైన 96%తో హైస్పీడ్ ఎలక్ట్రాన్లను అందించడానికి సిద్ధంగా ఉంది. మాల్స్, పబ్లిక్ పార్కింగ్, కార్పొరేట్ పార్కులు, హోటళ్లు, వంటి ప్రదేశాలలో సమర్థవంతమైన శీఘ్ర ఛార్జింగ్ అనుభవాన్ని అందించడానికి వీలు కల్పించే ఏకైక ల మద్దతుతో టాప్–రేటెడ్ 480 ఛార్జర్లను అమలు చేయడంలో – పరిశ్రమలో మొదటిది. పక్క సౌకర్యాలు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఛార్జింగ్ మౌలిక సదుపాయాల ద్వారా శ్రేణి ఆందోళనను తగ్గించడం ద్వారా ఫాస్ట్ ఛార్జర్లతో ఛార్జింగ్ సమయాన్ని తగ్గించడం ద్వారా అత్యాధునిక – పల్స్ ఛార్జింగ్ యాప్ ద్వారా అతుకులు లేని ఛార్జింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా వేగవంతం చేయడంలో పోల్ పొజిషన్‌ను ఆక్రమించింది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ. భారతదేశంలో స్వీకరణను వేగవంతం చేయడంలో – మార్గదర్శక పాత్రను పోషిస్తోంది. ఫాస్ట్–ఛార్జింగ్ స్టేషన్లలో అతిపెద్ద నెట్‌వర్క్ వాటా, ఛార్జ్ ఇన్ఫ్రాలో వేగవంతమైన వృద్ధి, అత్యధిక విశ్వసనీయతతో, – మిలియన్ల మంది భారతీయులకు బాగా ప్యాక్ చేయబడిన, డిజిటలైజ్డ్ ఛార్జింగ్ సొల్యూషన్‌ను అందిస్తోంది అని అనంత్ . అంబానీ లాంచ్ సందర్భంగా చెప్పారు. .

రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ యొక్క సోలార్ పవర్ ప్లాంట్ల ద్వారా ఆధారితమైన గ్రీన్ ఎలక్ట్రాన్లలోకి ప్రవేశించడంతో, జియో–బిపి భారతదేశంలో స్థిరమైన గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించే విస్తృత లక్ష్యంలో వేగంగా పురోగతి సాధిస్తోంది. ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కంపెనీగా అవతరించే మా ప్రయాణంలో యొక్క కీలక పరివర్తన వ్యాపారాలలో ఛార్జింగ్ ఒకటి. మేము అతుకులు లేని కస్టమర్ అనుభవాన్ని అందించడానికి స్కేల్, స్పీడ్ మరియు వ్యూహాత్మక స్థానాలపై దృష్టి పెడుతున్నాము. బిపి, ఆర్ఐఎల్ సామర్థ్యాలను కలపడం ద్వారా, మేము సౌలభ్యంతో ఛార్జింగ్‌ను అందజేస్తున్నాము, కస్టమర్లకు ప్రత్యేకమైన విలువ ప్రతిపాదనను సృష్టిస్తున్నాము, అని ముర్రే ఆచిన్‌క్లోస్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థిరమైన ఛార్జింగ్ అవస్థాపన వృద్ధి, మార్గదర్శక కస్టమర్ ప్రతిపాదన, స్థిరత్వంపై దృష్టి సారించడంతో, భారతదేశంలో వేగవంతమైన, ఎక్కువగా అందుబాటులో ఉన్న అత్యంత విశ్వసనీయమైన ఛార్జింగ్ భాగస్వామిగా తన స్థానాన్ని బలోపేతం చేస్తోంది.జియో–బిపి బ్రాండ్ కింద పనిచేస్తున్న రిలయన్స్ బిపి మొబిలిటీ లిమిటెడ్ (ఆర్బిఎమ్ఎల్) అనేది రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) మరియు బిపి మధ్య భారతీయ ఇంధనాలు మరియు మొబిలిటీ జాయింట్ వెంచర్. జాయింట్ వెంచర్ జియో డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా దేశవ్యాప్తంగా రిలయన్స్ ఉనికిని, దాని మిలియన్ల మంది వినియోగదారులను ప్రభావితం చేస్తుంది. అధిక–నాణ్యత విభిన్న ఇంధనాలు, కందెనలు, రిటైల్ మరియు అధునాతన తక్కువ కార్బన్ మొబిలిటీ సొల్యూషన్లలో దాని విస్తృతమైన ప్రపంచ అనుభవాన్ని అందిస్తుంది. సాంప్రదాయ ఇంధనాలను మార్కెటింగ్ చేయడంతో పాటు, తన వినియోగదారులకు ఎలక్ట్రిక్ వెహికల్స్ ఛార్జింగ్ పాయింట్ల వంటి అధునాతన మొబిలిటీ సొల్యూషన్స్ మరియు ప్రత్యామ్నాయ ఇంధన ఎంపికలను అందిస్తుంది. కంపెనీ ఏవియేషన్ బ్రాండ్ ' భారతదేశం అంతటా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ యొక్క ప్రముఖ సరఫరాదారు. బ్రాండ్ – 4 డీజిల్‌ను ఆన్–డిమాండ్ డోర్‌స్టెప్ డెలివరీని అందిస్తుంది మరియు సెగ్మెంట్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది.

## బర్కత్‌పుర శ్రీచైతన్యలో ఘనంగా "ఆరోగ్య భారత్"





హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్థానిక బర్కత్‌పురలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా "ఆరోగ్య భారత్" ఘనంగా జరిగింది. చక్కటి ఆరోగ్యం, శుభ్రత అనే అంశాలపై అవగాహన కల్పించే దిశగా ఈకార్యక్రమం సాగింది. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు బి. ప్రత్యూష విచ్చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేడు సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని, శుభ్రత విషయంలోను జాగరూకులై ఉండాలని, మంచి ఆరోగ్యమే శ్రేయోదాయకమని అందరూ చక్కటి ఆరోగ్యంతో పాటు మంచి విద్యను అభ్యసిస్తూ సమాజంలో రాణించాలని కోరారు. ప్రిన్సిపాల్ ధనలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని విద్య, ఆరోగ్యం విద్యార్థులకు రెండు కళ్లలాంటివని రెండింటిపై సునిశిత దృష్టి అవసరమని చెప్పారు. డీన్ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలడని ఆ దిశగా అందరూ ఆలోచించాలని కోరారు. ఈసందర్భంగా ముఖ్య అతిథికి ప్రిన్సిపాల్, డీన్‌ల సమక్షంలో జ్ఞాపికను బహుకరించారు. ఈకార్యక్రమంలో ఎజిఎం అలీ, సి/ఎం ఇన్‌చార్జి గాయత్రి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జిఆర్‌ఎం ఓవర్సీస్ లిమిటెడ్ 10ఎక్స్ ఉత్పత్తులపై సల్మాన్ ఖాన్‌ను కలిగి ఉన్న కొత్త ప్యాకేజింగ్‌ను ఆవిష్కరించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జిఆర్ఎం ఓవర్సీస్ లిమిటెడ్ భారతదేశపు ఎఫ్.ఎం.సి.జి రంగంలో ప్రముఖ పేరు, 10ఎక్స్ బ్రాండ్ శ్రేణి కోసం తన కొత్త ప్యాకేజింగ్‌ను సగర్వంగా ఆవిష్కరించింది, ఇందులో బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ ఉన్నారు. ఈ వ్యూహాత్మక చర్య జిఆర్ఎం తన బ్రాండ్ ఉనికిని పెంపొందించడానికి మరియు భారతదేశం అంతటా మరియు వెలుపల ఉన్న వినియోగదారులతో దాని సంబంధాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన లక్ష్యంతో జతకట్టింది.సల్మాన్ ఖాన్‌ను ప్రముఖంగా ప్రదర్శించే నవీకరించబడిన ప్యాకేజింగ్, బాస్మతి బియ్యం, పిండి మరియు ఇతర సమర్పణలతో సహా మొత్తం 10ఎక్స్ ఉత్పత్తి శ్రేణిలో విడుదల చేయబడుతుంది. కొత్త రూపం ఆధునిక, సొగసైన డిజైన్‌ను శక్తివంతమైన రంగుల పాలెట్‌తో మిళితం చేస్తుంది, నాణ్యత మరియు ప్రామాణికతకు 10ఎక్స్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ప్యాకేజింగ్ బ్రాండ్ యొక్క డైనమిక్ శక్తిని ప్రతిబింబిస్తుంది, ఇది నాణ్యత మరియు బ్రాండ్ ట్రస్ట్ రెండింటినీ కోరుకునే నేటి వివేకం గల వినియోగదారులకు ఇది ఆకర్షణీయమైన ఎంపిక.జి.అర్.ఎం ఓవర్సీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, అతుల్ గార్గ్, లాంచ్ గురించి ఇలా వ్యాఖ్యానించారు: "మా బ్రాండ్ యొక్క స్ఫూర్తిని సంపూర్ణంగా ప్రతిబింబించే వ్యక్తి సల్మాన్ ఖాన్‌తో మా కొత్త ప్యాకేజింగ్‌ను ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉంది–బలమైన, విశ్వసనీయమైన మరియు అపారమైన ప్రజాదరణ. ఈ అప్‌డేట్ చేయబడిన ప్యాకేజింగ్ కేవలం డిజైన్ మార్పు మాత్రమే కాదు, అత్యుత్తమ నాణ్యతతో కూ డిన ప్రీమియం నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో మా నిబద్ధత వుం దన్నారు.

## డాక్టర్ కృష్ణ మాలకొండ రెడ్డికి ద బెస్ట్ కార్డియాలజిస్ట్ అవార్డు - 2024 ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉదయం 10 గంటలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆసుపత్రి కార్డియాలజీ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్, డాక్టర్ కృష్ణ మాలకొండ రెడ్డికి ద బెస్ట్ కార్డియాలజిస్ట్ అవార్డు 20 24ను అందజేస్తున్నట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నుంచి ఈ అవార్డుకు ఎంపికైన ఏకైక డాక్టర్గా తన పేరును వెల్లడించారు. ప్రొఫెసర్ కృష్ణ మాలకొండ రెడ్డి గత 25 సంవత్సరాలుగా వైద్యరంగంలో ప్రత్యేకించి, కార్డియాలజీలో సేవలం దిస్తు న్నారన్నారు.తను సీనియర్ కార్డియాలజిస్ట్ మరియు కార్డియాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా, లైఫ్ మెంబర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ,జాతీయ అంతర్జాతీయ మెడికల్ జనరల్ లో 50 పైగా ఆర్టికల్స్ ప్రచురిం చబడ్డాయనీ తెలిపారు. సీనియర్ కార్డియాలజిస్ట్ కన్సల్టెంట్ అపోలో హాస్పిటల్ జూబ్లీహిల్స్ లో ఎన్నో అవార్డులను అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థులకు అండగా నిలుసున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేను అభినందించిన జిల్లా కలెక్టర్,ఎంపీ ఈటల రాజేందర్



కాప్రా,మేజర్ న్యూస్..ఎంబిబిఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తూ వారి చదువుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాసటగా నిలుస్తున్నారు. గురువారం చిలుకనగర్ డివిజన్ కు చెందిన సత్యనారాయణ కుమార్తె బిట్ట కీర్తన ఎల్ బి నగర్ లోని కామినేని అకాడమీ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి తెవడంతో వెంటనే అయన తన బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అరవైవేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రూ,మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజక వర్గంలోని ఎవరైనా ఎంబిబిఎస్ సీటు సాధిస్తే ఫీజు తానే చెల్లిస్తానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన ధ్యేయం : శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన ధ్యేయం గా నిరంతరం కృషి చేస్తున్నామని, నిత్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగ స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



## ఆసారాంబాపు ట్రస్ట్ సభ్యుల నుంచి రక్షణ కల్పించండి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :తనకు ఆసారాం బాపు ట్రస సభ్యులు, అనుచరులతో ప్రాణహాని ఉందని బాధితుడు కున్వర్ నరేశ్ సింగ్ అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధ్మాత్మికవేత్తగా పేరు ఉన్న ఆసారాం బాపును తన తండ్రి కె. మోహన్ సింగ్, కుటుంబ సభ్యులు అనుసరించే వారన్నారు. తమను సంప్రదించిన ఆసారాం బాపు ట్రస్ట్ సభ్యులకు హిమాయత్నగర్లో తమకు చెందిన 1326 చదరపు గజాల స్థలంలో కొంత వాటా ఇవ్వాలని కోరారన్నారు. అదే క్రమంలో బెకన్ ఇన్ఫ్రాస్టక్చర్ లిమిటెడ్, లోటస్ గృహ ప్రైవేట్ లిమిటెడ్లతో డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేసుకున్నామని తెలిపారు. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత సుమారు 9వేల ఎస్ఎఫ్టీలను సదరు డెవలపర్స్ తమ ఆదీనంలోకి తీసుకుందని, ఆసారాం ట్రస్టు వారు కూడా అందులో భాగస్వాములయ్యారన్నారు. దీనిపై తాము కోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఇంజక్షన్ ఆర్డర్, సిటీ సివిల్ కోర్టు తమకు అనుకూలంగా స్టేటస్కో ఇచ్చిందన్నారు. అయినప్పటికీ సదరు డెవలపర్స్ సంస్థలు, ట్రస్ట్ వారు తమ స్థలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా కోర్టులో కేసు నడుస్తుండగానే ఇతరులకు విక్రయించారన్నారు. దీంతో గతేడాది పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారన్నారు. అప్పటి నుంచి తనతో పాటు కుటుంబ సభ్యులపై దాడులు, దౌర్జన్యాలతో పాటు పుట్పాయిజనింగ్ చేశారన్నారు. వారితో తమకు ప్రాణహాని ఉందని, ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.

# విజయవంతంగా ముగిసిన కార్పొరేటర్ల స్టడీ టూర్...



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల స్టడీ టూర్ విజయవంతంగా ముగిసింది. జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి,సహచర కార్పొరేటర్లతో కలిసి ఈ పర్యటనకు వెళ్ళిన మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ ల కార్పొరేటర్లు వి.శ్రవణ్ కుమార్, గున్నాల సునీతశేఖర్ యాదవ్ లు మాట్లాడు తూ...ఈ నెల 21 న లక్నో , ఆ తదుపరి ఇండోర్ పర్యటనకు వెళ్ళామన్నారు. బుధవారం ఇండోర్ మేయర్ పీయూష్ భార్గవ్, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తాము పాల్గొన్నామని తెలిపారు. అక్కడి అధికారులు ఇండోర్ నగరానికి ఏడుసార్లు క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు ఎలా వచ్చిందో, దానికి వాళ్లు చేసిన కృషి, ప్రజల భాగస్వామ్యంతో ఏ విధంగా ఇండోర్ సిటీని పరిశుభ్రంగా ఉంచు తున్నారో తమకు వివరించారన్నారు. తాము గమనించింది ఏమిటంటే ఇండోర్ ప్రజలకి 6 రకాల వేస్ట్ అంటే ఏమిటో తెలుసు.వ్యర్థాలను ఆరు రకాలుగా విభజించి ఉదయం ఆరు గంటల నుంచి 12:00 వరకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి ఇస్తారు. సాయంత్రం వేళలో కూడా పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తారు. పారిశుద్ధ్య సిబ్బంది రోజులో 3 సార్లు ప్రజల నుంచి చెత్తను సేకరిస్తారు.దీంతో రోడ్లపై చెత్త చెదారం కానరాదు. సేకరించిన చెత్తను, బయో చెత్త, డ్రై చెత్తగా విభజించి, బయో చెత్త నుంచి సీఎన్ జీ గ్యాస్ తయారు చేస్తారని తెలిపారు . ఆ గ్యాస్ తో ఇండోర్ సిటీలో 500 బస్సులు నడపడం జరుగుతుందని వెల్లడించారు. ఈ 500 బస్సులకి సుమారు పది లక్షల ఇంధనం అందిస్తున్న ఇండోర్ నగర సంస్థను వారు అభినందించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం లో కూడా పాలక సంస్థ పని తీరు మెరుగు పరుచుకోవాలని, అదే విధంగా పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రజలు, అధికారులకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే అన్ని రకాల చెత్తను ఒకే దగ్గర పారవేయడం అనేది ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. ఆ చెత్త నుంచి ఎటు వంటి ఉపయోగం లేని డంప్ యార్డ్ తయారు చేస్తున్నారో... ఆ డంప్యాడ్ వల్ల గాలి, నీరు, భూమి అన్ని రకాలుగా కలుషిత మవుతుందన్నారు. కేవలం డంప్ యాడ్ ను క్యాపింగ్ చేయడం ద్వారా కొద్దిగా వాయు కాలుష్యం తగ్గించగలిగాం, కానీ అది ఎప్పటి కైనా ప్రమాదకరమన్నారు. జీవ వ్యర్థాలను వేరు చేసి దాని నుండి గ్యాస్ తయారు చేసి, ఆ తర్వాత ఏర్పడిన లిక్విడ్ సాలిడ్ నుంచి మొక్కలకు నీరు, ఎరువు అందించే ప్రతిపాద నను జిహెచ్ఎంసి పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్పొరేటర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ భూమా?! ప్రైవేట్ భూమా?! తేల్చి చెప్పండి : కార్పొరేటర్ విజయ శాంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134, ఆల్వాల్ డివిజన్ రంగ దామా నగర్ సమీపంలో ఖాళీగా ఉన్న భూమిని మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ ఆదేశాల మేరకు గురువారజం కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి,మండల్ రెవెన్యూ ఆఫీసర్ రాములు , తో కలసి తన పర్యటనలో భాగంగా క్షేత్ర పరిశీలన చేశారు. స్థానికులు, సాజిద్ ఇతరులు ఇది చాలా కాలంగా పెండింగులో భూమి అని తెలిపారు. ఖాళీగా ఉన్న ఈ భూమి ప్రభుత్వ భూమా, లేదా ప్రయివేట్ భూమా అనే విషయం పై పూర్తి స్థాయి విచారణ చేసి నిర్ధారించవలసిన్దిగా ఎమ్. ఆర్. ఓ., రాములును కార్పొరేటర్ చింతల విజయ శాంతి కోరారు. ఈ క్షేత్ర పర్యటనలో ఆమె వెంట ఆర్. ఐ., రమ్య, గిరి, పోచయ్య, ప్రేమ్ తదితరులు ఉన్నారు. కమ్యూనిటీ హాల్ పనులకు మోక్షం ఎప్పుడు ?.ఆల్వాల్ మున్సిపల్ కార్యాలయం లో 134, డివిజన్ కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రేమ్, గిరి, సాజిద్, యాదగిరిలతో పాటు ఈ. ఈ. శ్రీకాంత్, ఎ. ఈ., అభిషేక్ తో సమావేశం నిర్వహించారు. పెండింగులో ఉన్న పనులు, కొత్త పనులకోసం ప్రతిపాదనల విషయమై చర్చించారు. కమ్యూనిటీ హాల్ పనులు చాలా కాలం క్రితం కారసం మంజూరి అయినా, ఇప్పటివరకు టెండ ర్లను పిలువకపోవడం విడ్డూరంగా ఉండన్నారు. ఆ పనులకు మోక్షమేన్నాడో అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీధి బాలలకు భోజన వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సామాజిక సేవే సురభి వారధి ఫౌండేషన్ ధ్యేయమని ఆ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు అన్నారు.మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ఆధ్వర్యంలో 40 మంది వీధి బాలలకు భోజన వితరణ చేశారు. ముత్య వెంకట సుబ్రహ్మణ్యం, రెడ్డి గారి వేమారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు డాక్టర్ హేమలత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని డాక్టర్ కామేశ్వరరావు తెలిపా రు. పేదలకు సహాయ చేయటంలో సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. అందులో భాగంగానే గత కొన్నేళ్లుగా తాము పేదలకు వివిధ రకాలుగా తమ సేవలను అందచేస్తున్నట్లు చెప్పారు. కరోనా వంటి విపత్కర కాలంలో కూడా తమ స్వంత డబ్బులు వెచ్చించి వేలాది కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశామని తెలిపారు. పేదలను మానవతా ధృక్పధంతో ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తించి తమకు చేతనయినంత రీతిలో తమ డబ్బులతో పాటుగా పలువురు దాతలు అంద చేసే ఆర్థిక సహాకారంతో తాము ఈ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ రజక సమితి అధ్వర్యంలో గురువారం ఈసీఐఎల్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,కార్పోరేటర్ సింగిరెడ్డి శిరిషా సోమశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డిలు హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలల వేసినివాళులు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తి ధాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పోరేటర్లు కొత్త రామారావు,పావని మణిపాల్ రెడ్డి,కొత్త అంజిరెడ్డి,మహేందర్ రెడ్డి,రాఘవరెడ్డి,సీతారాంరెడ్డి,తెలంగాణ రజక సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనిగరం అశోక్, రాష్ట్ర అధ్యక్షులు ముజంపల్లిరాములు,ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజు,సోమయ్య,కార్యదర్శి సకినాల రవి,కోశాధికారి జంజిరాల సత్యనారాయణ,నాయకులు సింగారపు కోమరయ్య,పెద్దాపురం కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు గురువారం ఈసీఐఎల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తెలంగాణ రజక సమితి ఉపాధ్యక్షులు జూపల్లి కరుణాకర్,జిహెచ్ఎంసి యూత్ అధ్యక్షులు మొగిలి నాగరాజు,రజక సమితి నాయకులు కొలిపాక బాలరాజు,రాజకీయ నాయకులు వస్త్రాల వెంకటేష్ లు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకల ఐలమ్మ 129 వ జయంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ముందుగా వీరనారి ఐలమ్మ పేరును మహిళా యూనివర్సిటీ కీ అధికారికంగా ప్రకటించిన ప్రశభుత్వానికి రజక సంఘాల కైమోద్పులు కొడువటూరు రజక సంఘం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామం లో విరనాటి చాకలి ఐలమ్మ 129వ, జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొడవటూరు రజక సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కొడవటూరు రజక సంఘం సభ్యులు.

ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై పోరాడిన ధీశాలి పెత్తందారీ గుండెల్లో గుబులు పుట్టించిన వీరనారి ఐలమ్మ.ఆమె పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికింది.ఎందరికో ప్రేరణగా స్ఫూర్తిగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనలా ఎగిసిపడేలా చేసింది. నేటి సమాజం ఆమె స్ఫూర్తితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు ఎల్లయ్య ,సిద్ధి లింగం, బాల్ నర్సయ్య, కుమార్, కిషోర్, భానుచందర్ , భాస్కర్, బాల సిద్ధులు, రఘు, అనిల్, శివకుమార్, శ్రీధర్, రాజు, అజయ్ ప్రభాకర్ మరియు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు నిజమైన నివాళి : ఐలయ్య గౌడ్

కొంపల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తించి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం ఉద్యమకారులకు నిజమైన నివాళి అర్పించడం అని ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. గురువారం జగద్గిరిగుట్టలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ గూడవరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ నిజాం రాజు నిరంకుశత్వం జాగీర్దార్లు భూస్వాములు వెట్టిచాకిరి దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ నిలిచారని అన్నారు. ఇసునూరు దొరల అరాచకాలను ఎదిరిస్తూ తెలంగాణ సాయుధ పోరాటంలో భాగస్వాములై, తెలంగాణ మహిళలకు వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ, రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్, ఐఎన్టియుసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు ఏం జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, శేఖర్, మంగ తదితరులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో ఎల్‌వోసీతో వైద్యసేవలు : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆపత్కాలంలో ఉన్న నిరుపేద రోగులకు ఎల్‌వోసీతో వైద్యసేవలు అందిస్తూ వారిలో ఆర్థిక భరోసా నింపుతున్న సీఎం సహాయనిధిని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ డివిజన్, భాగ్యలక్ష్మి కాలనీకి చెందిన సారె సుమలత అనారోగ్యంతో భాదపడుతుండంతో, శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. ఆమె భర్త ఆనంద్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని ఆశ్రయించగా, ఆయన తక్షణమే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 1,50,000 మంజూరు చేయించారు. మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసి పత్రాలను గురువారం శ్రీశైలం గౌడ్ సదరు భాదిత మహిళకు తన నివాసం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు ఆపద సమయంలో స్పందించి సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద పలు కాలనీలకు చెందిన ప్రజలు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ గౌడ్, బుచ్చిరెడ్డి, ఐలయ్య, జనార్దన్, జగన్, కృష్ణారెడ్డి, జహీర్ భాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు గురువారం కాప్రా డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్ లో మాడెలయ్య చైతన్య రజక సంఘం అధ్యక్షులు సింగారం నర్సింహ అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు నర్సింహ్మా మాట్లాడుతూ తెలంగాణ భూమి కోసం,భుక్తికోసం తెలంగాణ విముక్తి కోసం ఎంతో పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మైలారం శ్రీకాంత్,సంఘం నాయకులు కిష్టయ్య, ఉపేందర్, నాగరాజు, సంపత్,సత్తయ్య, రామన్న, ఆంజనేయులు, మల్లమ్మ, అక్షయ,ప్రమీల,ఎల్లమ్మ,పుష్పమ్మ పాల్గోన్నారు.

# జలమండలిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎండి అశోక్ రెడ్డి**

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలిలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, ఉన్నతాధికారులు హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

ఎండీ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ ధీర వనిత అని కొనియాడారు. ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పాత్ర మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎం ప్రభు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పేదలకు చేరువైన సర్కారు వైద్యం

- కార్పొరేట్ స్థాయిలో అందుతున్న సేవలు
- హయత్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో నూతన సూపరింటెండెంట్ తీసుకువస్తున్న మార్పులు
- గతంలో కంటే పెరిగిన రోగుల సంఖ్య
- జ్వర పీడిత రోగుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు
- వైద్య సేవలు భేష్ అంటున్న ప్రజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: పేదలకు ప్రభుత్వ ఆస్పత్రులు వరంగా మారాయి. పూర్తిగా ఉచితంగా నాణ్యమైన సేవలు అందించడంతో ప్రజలకు సర్కారు వైద్యం చేరువవుతోంది. ముఖ్యంగా హయత్ నగర్ లో ఏర్పాటు చేసిన 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి సేవలు అందుతున్నాయి. ఇటీవల నూతనంగా ఇక్కడ బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్ ఉమాదేవి ఆస్పత్రిలో తీసుకువస్తున్న మార్పులతో దవాఖానకు వచ్చే రోగుల సంఖ్య గతంలో కంటే ఎక్కువగా పెరిగిందని చెప్పవచ్చు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల బారిన పడిన వారి కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయడంతో పాటు ఇక్కడ గర్భిణులు, ఇతర వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండడంతో ప్రజలు సర్కారు వైద్యం భేష్ అంటూ కితాబిస్తున్నారు.

వసతుల పెంపు

హయత్ నగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ఉమాదేవి పలు మార్పులను చేసి, ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేశారు. పేరుకే 30 పడకల ఆస్పత్రిగా ఉన్న ఈ దవాఖానలో 20కి మంచి బెడ్లు లేకపోవడంతో ఆమె ప్రత్యేక దృష్టి సారించారు. పూర్తి స్థాయి సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వైరల్ ఫివర్‌ల సీజన్ కావడంతో జ్వర బాధితుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయించారు. గర్భిణుల కోసం ప్రత్యేక వార్డు, అత్యవసర సేవల కోసం మరో వార్డును కేటాయించడంతో రోగులు పెద్ద సంఖ్యలో వచ్చినా వారికి వెంటనే సేవలు అందించేలా ఏర్పాట్లు చేయించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షా పరికరాలు అందుబాటులోకి తెచ్చారు. రోగులకు పరీక్షలు నిర్వహించిన అనంతరం వెంటనే టెస్టులకు సంబంధించిన రిపోర్టులు అందించేలా చూస్తున్నారు. ల్యాబ్ టెస్ట్‌లు చేయిస్తూ తక్కువ సమయంలోనే రిపోర్ట్ అందే ఏర్పాట్లు చేశారు. దీంతో రోగులు కూడా రిపోర్ట్ వెంటనే అందడంతో వైద్యం తీసుకుని తొందరగానే వెళ్తున్నారు.

పెరిగిన రోగుల సంఖ్య..

గతంలో హయత్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య రోజుకు 100 మించి ఉండకపోవు. ఇక్కడ వసతులు, వైద్య సేవలపై నిట్టూర్పు ఉండేదని ప్రజలు అంటుంటారు. కానీ, ప్రస్తుతం ఇక్కడ అందుతున్న వైద్య సేవలు అద్భుతం అంటున్నారు ఇక్కడికి వచ్చిన రోగులు. రోజుకు సుమారు 400 మంది ఈ ఆస్పత్రికి వైద్యం కోసం వస్తున్నారంటేనే అర్థం చేసుకోవచ్చు ఇక్కడ అందుతున్న వైద్యం ఎలా ఉందోనని.

వైరల్ ఫివర్ల రోగులకు ప్రత్యేక కేరింగ్..

వర్షా కాలం ప్రారంభమైందంటే చాలు ప్రజలకు వైరల్ ఫివర్స్ ఎక్కువగా వస్తుంటాయి. ఇదే సమయంలో సర్కారు దవాఖానలోని వైద్యులు అప్రమత్తంగా ఉన్నారు. హయత్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైరల్ ఫివర్ బాధితుల కోసం పూర్తి స్థాయి సేవలు అందించేందుకు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. రోగులు ఎక్కువగా ఉన్న సమయంలో వైరల్ ఫివర్లతో బాధపడుతున్న వారి కోసం ఓపెన్ వార్డులో సేవలు అందిస్తున్నారు. కాగా, జులై నెలలో 4, ఆగస్టులో 8, సెప్టెంబర్ నెలలో గురువారం వరకు 9 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని వైద్యాధికారులు తెలిపారు. వారికి పూర్తి స్థాయిలో రోగం తగ్గేలా వైద్యం అందించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఎవరికైనా ప్రత్యేక వైద్యం కోసం గాంధీకి రెఫర్ చేసినా, వారికి అందుతున్న వైద్యంపై ఫాలోఅప్‌లో ఉంటున్నారు ఇక్కడి వైద్యులు.

నార్మల్ డెలివరీలకు ఎక్కువ ప్రాధాన్యం..

హయత్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణుల కోసం ప్రత్యేక వార్డును కేటాంచి వైద్యం అందిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. నార్మల్ డెలివరీలకే ప్రధాన్యం ఇస్తున్నారు. సెప్టెంబర్ నెలలో ఇప్పటి వరకు మొత్తం 26 డెలివరీలు చేయగా, ఇందులో 18 డెలివరీలు నార్మల్‌గా నమోదయ్యాయి.



మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం..

హయత్ నగర్ ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందిస్తున్నాం. తమ వద్దకు వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాం.





వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండేంలా చర్యలు తీసుకుంటూ, వారి హాజరు నమోదుకు బయోమెట్రిక్‌ను సైతం ఏర్పాటు చేశాం. రోగుల కోసం ప్రత్యేక వార్డులను కేటాయించాం. ఓపీ ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు ఉండగా, ఆ తర్వాత డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 16 మంది డాక్టర్లు పూర్తి స్థాయి సేవలు అందిస్తున్నారు. అవసరమైన సమయంలో వనస్థలిపురం నుంచి వైద్యులు ఇక్కడికి వస్తారు. ఇక్కడ మరిన్ని మార్పులు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కాగా, ఆస్పత్రి చుట్టూ ప్రహరీ నిర్మిస్తే ఇబ్బంది లేకుండా ఉంటుంది. లేదంటే రాత్రి సమయంలో బయటి వ్యక్తులు ఆస్పత్రి ప్రాంగణంలో మద్యం సేవించడం, ఇతర కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ప్రహరీ కోసం ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.- ఉమాదేవి, హయత్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రి సూరింటెండెంట్

# మత పండుగల్లో డి.జె.శబ్దాలపై కలిగే అనర్థాలపై స్పందించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

## పలువురు ప్రముఖులు-మత పెద్దలు-వివిధ పార్టీల ప్రతినిధులు,మండపాల నిర్వాహకులతో రౌండ్ టెబుల్ సమావేశం

## మానవతాధృక్పథంతో మతాలకు అతీతంగా డి.జె. సంస్కృతికి అడ్డుకట్టవేద్దాం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇటీవల జరిగిన బోనాల,గణేష్ నవరాత్రి నిమజ్జనం,మిలాద్ ఉన్ నబీ పండుగల్లో జంట నగరాల్లో ఇరు మతాలకు చెందిన నిర్వాహకులు విచ్చలవిడిగా డి.జె.ల శబ్ధంను పెద్దగా చేయడంవల్ల,నగరవాసులు, గుండె,షుగర్,బి.పి. వ్యాధితో బాధపడే రోగులు,విద్యార్థులు,వృద్ధులు భయందోళనకు గురికావడం, చదువులకు ఇబ్బందులు కలుగడం,నిద్ర భంగం,చెవుల కర్ణభేరిలు చెమ్మగిల్లడంవంటి వాటిని కారణమైన డి.జె. సంస్కృతిని అడ్డుకట్ట వేయాలంటూ నగరవాసులనుంచి పెద్ద సంఖ్యలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌గారికి ఫిర్యాదులు అందాయి. అంతేగాక, రాష్ట్ర ప్రభుత్వంకూడ డి.జె.ల వాడకంపైకూడ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని నగర పోలీస్ కమీషనర్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో నగర పోలీసుల తరపున గురువారం మధ్యాహ్నం బంజారహిల్స్ రోడ్ నెం.12లోగల నగర పోలీస్ కమీషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షతన పలువురు ప్రముఖులు,వివిధ పార్టీల ప్రతినిధులు,గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు,మండపాల నిర్వాహకులు,ముస్లీం మతపెద్దలు, దర్గా,మజీద్ కమిటీల ప్రతినిధులతో ప్రత్యేకంగా రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంను ఉద్దేశించి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ డి.జె. సంస్కృతి నగరంలో విచ్చలవిడిగా కొనసాగుతుందని, రోడ్లమీదే యువకులు విచ్చలవిడిగా నృత్యాలు చేయడంవంటి దృశ్యాలు పబ్ సంస్కృతిని గుర్తుకు తెచ్చేవిధంగా వ్యవహారించడం ఎంతో శోచనీయమన్నారు. మత పండుగల్లో డి.జె. సంస్కృతివల్ల నగరంలో శబ్దం కాలుష్యం 500 శాతం మేరకు పెరిగిపోయిందని ఆయన ఆందోళనను వ్యక్తం చేశారు. ఇప్పటికే తమ పోలీసులకు డి.జె.ల సంస్కృతిపై పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయని,మండపాలవద్ద డి.జె.లను వినియోగించిన సమయంలో తమ పోలీసులు వెళ్ళినపుడు ఆ సమయంలో డి.జె.లను ఆపించి, మళ్ళీ కొద్ది సేపటి తర్వాత తిరిగి డి.జె.లను వాడుతున్నారని,కొందరు స్థానికులు సంవత్సరంలో ఒకేసారి అవకాశం వస్తుంది, కాస్త తమకు అవకాశం ఇవ్వమంటూ తమ పోలీసులను మభ్య పెడుతున్నారని ఆయన చెప్పారు. గణేష్ ఉత్సవ నిమజ్జనం రోజున యువకులు ఏకంగా 15నుంచి 20 గంటలవరకు డి.జె.లు పెట్టి విచ్చలవిడిగా నృత్యాలు చేశారని,ఈ డి.జె.లనుంచి విడుదల అయ్యే శబ్దంవల్ల కలిగే అనర్థాలు,నష్టాలు ఏమేరకు ఉంటాయో,వీటిని అనుభవించిన వారికి అర్థం అవుతుందన్నారు. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులోకూడ యువకులు విచ్చలవిడిగా డి.జె.లు పెట్టి విచ్చలవిడిగా నృత్యాలు చేయడం,ద్విచక్రవాహనాలనుంచి శబ్ద కాలుష్యాన్ని సృష్టించడం,ట్రాఫిక్‌ను స్తంభింపచేయడంవంటి సంఘటనలు చోటుచేసుకోవడంవల్ల, ముస్లీం మతపెద్దలుసైతం మత ఊరేగింపులో ఇలాంటి నృత్యాలు చేయడంపట్ల వారుసైతం ఆశ్చర్యపోయడం జరిగిందన్నారు. నగరవాసులు ఈ సంఘటనపట్ల ఎంతో చలించిపోయారని,నగరంలో డి.జె.ల సంస్కృతికి అడ్డుకట్ట వేసేందుకు ఇరు మతాలకు చెందిన ప్రతినిధులుకల్సి,డి.జె. సంస్కృతిని అడ్డుకట్ట వేసేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. అందుకోసమే నగర పోలీసుల తరపున గత నాలుగు రోజులుగా పలువురు ప్రముఖులకు రౌండ్ టెబుల్ సమావేశంలో పాల్గొనాలంటూ లేఖలు అందజేయడంజరిగిందన్నారు. డి.జె.ల కట్టడిపై ప్రత్యేకంగా రౌండ్ టెబుల్ సమావేశాన్ని ఏర్పాటుచేసి,ఈ సమావేశంలో మత పెద్దలను,ప్రముఖులను,ఉత్సవాల నిర్వాహకులను ఆహ్వానించడం జరిగిందని,డి.జె.లపై వారినుంచి పూర్తి అభిప్రాయాలను,సూచలను,సలహాలను స్వీకరించి, ఆ తర్వాత దీనికి సంబంధించిన పూర్తి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. డి.జె. శబ్ద కాలుష్యానికి అడ్డుకట్ట వేయకపోతే, నగరవాసులు పలు రకాల తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురిఅయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ రౌండ్ టెబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులందరు తమ అభిప్రాయాలను,సూచలను తమకు అందజేయాలని ఆయన కోరారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని కాస్‌బాగ్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో బస్తీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ, తాగునీటి మ్యాన్‌హోల్స్‌ను సరి చేసుకుంటూ సీసీ రోడ్డు నిర్మించాలని చెప్పారు. కార్యక్రమంలో డీఈ దామోదర్, వర్క్ఇన్ స్పెక్టర్ సురేశ్, జలమండలి మేనేజర్ రాజు, సూపర్‌వైజర్ రమేశ్, బాలు నాయక్, బస్తీ వాసులు లు పాల్గొన్నారు.

# ఐలమ్మకు నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః తెలంగాణ వీర వనిత, కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా హయత్‌నగర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గురువారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ తో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సైదులు ముదిరాజ్, నిరంజన్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మిస్సైన పర్సును ఓనర్‌కు అందజేసిన పోలీసులు





హయత్ నగర్, మేజర్ న్యూస్ః సూర్యాపేటకు చెందిన వినోద అనే మహిళ గురువారం హయత్ నగర్ కు రాగా, ఆమె పర్సు మిస్ చేసుకుంది. ఎక్కడ మిస్సయ్యిందో తెలియక వెళ్లిపోయింది. ఈ క్రమంలో వనస్థలి పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ రఘు, కానిస్టేబుల్‌బాలేష్‌కు హయత్ నగర్ బస్టాండ్ వద్ద పర్సు లభించడంతో అందులోని అడ్రస్ కు ఫోన్ చేసి, సంబంధించిన మహిళకు సమాచారం ఇచ్చారు. దీంతో వినోద పోలీసుల నుంచి పర్స్ తీసుకుని వారికి కృతజ్ఞతలు తెలిపింది. పర్స్‌లో రూ.5000 వరకు నగదు, ఇతర కాగితాలు ఉన్నట్లు ఆమె తెలిపింది.

# క్రీడలలో రాణించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది : బాబా ఫసియుద్దీన్





ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. విద్యార్థి దశ నుండే క్రీడలలో మెలుకువలు నేర్చుకుంటున్న వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని బోరబండ డివిజన్ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ విద్యార్థులకు దిశనిర్ధేశం చేశారు. ఖైరతాబాద్ మరియు షేక్‌పేట జోనల్ పరిధి విద్యార్థి విద్యార్థినిలకు ఖోఖో, కబడ్డి విభాగంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి 28 తేది వరుకు టోర్నమెంట్ అలాగే సెలెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని డాన్ బాస్కో హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బాబా ఫసియుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి బాబా మాట్లాడుతూ చిన్నతనం నుండే చదువుకు సమానంగా క్రీడలలో రాణించిన వారికి సమాజంలో గుర్తింపు లభిస్తున్న సందర్భాన్ని ఒక్క సారి గుర్తు చేసుకోవాలన్నారు. సెల్ ఫోన్‌ను అవసారలకు మించి వాడడంతో పలు సమస్యలు ఎదుర్కోవాల్సిన ఆస్కారాన్ని గ్రహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ లాంటివిపై ఎక్కవ సమయం వృధా చేయకుండ తెలంగాణ సంస్కృతీ ఆచారాలను అనుసరిస్తు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించి తమ మంచి భవిష్యత్తు బాటలు వేసుకోవాలని బాబా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయా రెడ్డి, ఖైరతాబాద్ జోన్ డిప్యూటీ ఈఓ, ఫెడరేషన్ అధ్యక్ష్యులు యం. శామ్యూల్ రాజ్, ఖైరాతాబాద్ డిప్యూటి ఐఓఎస్ పి.పరమేశ్వరమ్మ, కే.శ్రవణ్ కుమార్, షేక్‌పేట జోన్ ఐఓఎస్ యాదగిరి, ఖైరతాబాద్ మరియు షేక్‌పేట జోన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.విశ్వేశ్వర రావు, డాన్ బాస్కో హై స్కూల్ ప్రిన్స్‌పాల్ జీ.పీటర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నదిలో ఆక్రమణ గుర్తింపుపై సరిహద్దు ప్రాంతాలను సర్వే చేసి మార్కింగ్‌కు శ్రీకారంచుట్టిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మూసినది సుందరీకరణలో భాగంగా ఎం.ఆర్.డి.సి.ఎల్., హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మూసీ నదిలో ఆక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ఇళ్ళను గురువారం ఉదయం అటు గోల్కొండ మండలం పరిధిలోని లంగర్‌హౌజ్ ప్రాంతంలో, ఇటు నాంపల్లి మండల పరిధిలోని పురానాపూల్ దేవినగర్ ప్రాంతాల్లో మూసి రీవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ తరపున డిప్యూటీ కలెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో గోల్కొండ మండల పరిధిలోని లంగర్‌హౌజ్‌లో గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య ఆధ్వర్యంలో మూసి నది సరిహద్దులో ఆక్రమణ సర్వే గుర్తింపు మార్కింగ్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పోలీసు బలగాలతో మూసి నది సరిహద్దులో ఆక్రమణల గుర్తించి, తగిన మార్కింగ్ చేశారు. అదేవిధంగా నాంపల్లి మండలంలో మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక టీమ్‌లు రంగంలోకి దిగి,పురానాపూల్ బ్రిడ్జినుంచి మూసి సరిహద్దులో సర్వే నిర్వహించి,అక్రమ నిర్మాణాలను గుర్తించి,తగిన మార్కింగ్ వేశారు. ఈ సర్వే శుక్రవారంకూడ కొనసాగుతుందని మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ సంఖ్యలో పోలీసు బలగాలను రంగంలోకి దింపి మార్పింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మూసి రీవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు,మండల అధికార సిబ్బంది పాల్గొన్నారు. ఈ మార్కింగ్‌లో ఏంతవరకు మూసినదిలో ఇళ్ళు ఉన్నాయి. ఏ ఏ ఇళ్లు ఎఫ్.టి.ఎఫ్. పరిధిలో ఉన్నాయి...బఫర్ జోన్‌లో ఏంతమేరకు ఇళ్లు ఉన్నాయో పూర్తి సర్వేను జిల్లా రెవెన్యూ యంత్రాంగం పూర్తి సర్వేను నిర్వహించింది.

# పద్మశాలీల ముందడుగు హర్షణీయం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ కుల సంఘాల సమైక్యతకు బహుజన వాదానికి పద్మశాలీల ముందడుగు హర్షనీయమని , బడుగుల వాదానికై నాడు బాపూజీ మొదలు నేడు యావత్ పద్మశాలీల సమాజం కదం తొక్కడం ఉద్యమానికి ఊపిరిఅని బీసీరాజకీయ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల ఐక్యవేదిక ప్రముఖులు ముక్తకంఠంతో పేర్కొన్నారు గురువారం నారాయణగూడ ,పద్మశాలి భవనంలో అఖిలభారత పద్మశాలి రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ కుల సంఘాల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , మాజీ రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ,ఎమ్మెల్సీ ఎల్ రమణ, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తవు మురళి, లతో పాటు 103 కుల సంఘాలకు పైగా ప్రతినిధులు, పద్మశాలి కుల పెద్దలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యతకు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ని ఏర్పాటు చేయాలని వారంతా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రం లో ఓసిల చివరి సీఎం రేవంత్ రెడ్డి అని, రాబోయే 2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు . బీసీల రాజ్యాధికారం కోసం బీసీ నాయకులంతా ఐక్యం కాకుంటే బలగం సినిమాలోనీ కుటుంబంల ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు క్షోభిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీ ఓట్లు లేకుండా ఓసీలు గెలుస్తారా అంటూ సవాల్ విసిరారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. కులగణన ప్రక్రి యను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్వహిం చుకుంటే మంచిదన్నారు. కొన్ని కులాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కేటగిరిలో ఉన్నాయని, ఓ రాష్ట్రంలో ఓసీ అనుకున్న కులం మరో రాష్ట్రంలో బీసీగా పరిగణిం చబడుతున్నందున, అలా చేస్తే కోర్టులు కూడా అడ్డు చెప్పే ఆస్కారం ఉండదని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఈటల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్కు తాము సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని పార్టీలు మొదట బీసీలకు సముచిత స్థానం కల్పించి చూపించాలన్నారు. తనకు తెలిసి ఈ దేశంలో మొట్టమొదటి సారి ఓబీసీల కేంద్ర మంత్రుల సంఖ్య ఎక్కువ ఉన్నది నరేంద్ర మోడీ కేబినెట్ లోనేనని చెప్పారు. తెలం గాణలో ఇప్పటివరకు ఓబీసీ ముఖ్యమంత్రి కాలేకపోయారన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే తాము ఓబీసీ వ్యక్తిని సీఎం చేస్తామని మోడీ ప్రకటన చేశారని ఈటల గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధనకై ఆర్ కృష్ణయ్య రాజీనామా చారిత్రాత్మకమని ఎమ్మెల్సీ ఎల్ రమణ పేర్కొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ నిర్మాణం చేసిన భవనంలో తొలి అడు గువేయడం హర్షణీయమన్నారు. బీసీల ఐక్యత కోసం నేడు ఏర్పాటు చేసిన సదస్సు తొలి నాంది అని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున బీసీ సదస్సులు ఏర్పాటు చేసి రాజ్యాధికారం దిశగా అడుగులు వేద్దామని బీసీ కుల సంఘ నేతలకు పిలువునిచ్చారు.. బీసీల రాజ్యాధికార ఉద్యమానికి బీసీలంతా ఐక్యం కాకుంటే బాపూజీ ఆత్మకు శోభిస్తుందని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి పేర్కొన్నారు. బీసీల రాజ్యాధికార ఆశయ సాధనకై పద్మశాలీలంతా ఐక్యతతో కలిసి పోరాడుదాం అని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం పిలువునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా ఉండి తమ వాటా సాధించుకుందామని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తవు మురళి పిలువునిచ్చారు. 13 కుల సంఘాలకు పైగా పాల్గొన్న కుల సంఘాల నేతలు బీసీల రాజ్యాధికారం కోసం ఒక జేఏసీని ఏర్పాటు చేద్దామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలు సాధించుకుందామని నినాదాలు చేస్తూ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవ్వారి భాస్కర్ వాసాల రమేష్ , బోనం పుర్మిల వనం, దుశ్యాంతల గుంటక రూప కందగట్ల బిక్షపతి, వనం విశ్వనాథం గుర్రం శ్రవణ్ జె ల్లా నరేందర్, బిల్ల దీపిక బొమ్మ ప్రవల్లిక కొక్కుల దయానంద్, మెతుకు సత్యం, సినిమా హీరో వైభవ్, డాక్టర్ మమత, బొమ్మ అమరేందర్, చిన్ని రాకేష్, విజయలక్ష్మి 103 పైగా కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## కాపు సంఘం నేత
## నూతి వాసు నాయుడు ఇక లేరు



కె.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్: కాపు సంఘం నాయకుడు నూతి వాసు నాయుడు మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న వాసు నాయుడు బుధవారం రాత్రి మృాఎతి చెందారు. కూకట్పల్లి కాపు సామాజికవర్గంతో చాలా కాలంగా సంబంధాలు కలిగి ఉన్న వాసు నాయుడు కాపు సంఘం ఏర్పాట్లు కీలక భూమిక పోషించారు. అందరితో కలువుగోరుగా ఉండే వాసు నాయుడు ఉల్లాసంగా ఉండే వ్యక్తి అతను తన జీవితంలో ఎక్కువ సమయం చాలా అంకితభావంతో గడిపేవారు. జయంతి రోడ్డులోని పోచమ్మ తల్లి ఆలయం నిర్మాణంలో తన వంతు బాధ్యతగా వ్యవహరించారు. వాసు నాయుడు పార్థివ దేహానికి ఆయన సోదరుడు నూతి రాంబాబు నాయుడు, కాపు సంఘం అధ్యక్షులు భరత్ కుమార్, నాయకులు ఎల్ రాజా, నారాయణరావు, హెచ్ఎన్ మూర్తి, బుట్టో రాంబాబు, కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, సాయిబాబా చౌదరి, సిటీ టైగర్ పివి శ్రీ రమణ, మాజీ కౌన్సిలర్ డి వీరభద్రం లు నివాళులర్పించారు. రోడ్ నెంబర్ 2 నుండి మొదలైన వాసు నాయుడు అంతిమ యాత్ర టెంపుల్ బస్ స్టాప్ మీదుగా పోచమ్మ టెంపుల్ రోడ్డుమీదుగా ఫోర్త్ ఫేస్ లోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలి

### విద్యా శాఖా మంత్రిని నియమించాలి

### 27న చలో హైదరాబాద్ విద్యార్థి గర్జనను జయప్రదం చేయండి

### భారత విద్యార్థి సమాఖ్య ఎల్బీనగర్ ప్రసిడెంట్ అరుణ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అవుతున్నా కూడా రాష్ట్రంలో విద్యా శాఖా మంత్రిని నియమించకపోవడం మూలంగాఅనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని భారత విద్యార్ధి సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ ) ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షులు కానుగుల అరుణ్ విమర్శించారు. తక్షణమే విద్యా శాఖా మంత్రిని నియమించి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్దుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్స్ సుమారు 8225 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, బకాయిలు విడుదల చేయకపోవడం వలన విద్యార్దులకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్ విద్యార్దులు అరకొర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అద్దె భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, యూనివర్శిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియమించాలని తదితర డిమాండ్లతో ఈనెల 27వ తేదీన హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ వద్ద కు భారత విద్యార్థి సమాఖ్య విద్యార్థి గర్జనకు పిలుపునిచ్చిందని విద్యార్దులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అరుణ్ విజ్ఞప్తి చేశారు.

## వెరికోస్ వెయిన్ ట్రీట్‌మెంట్ కోసం తెలంగాణలో మొదటి ఏ.ఐ- సహాయక లేజర్ టెక్నాలజీ రూపొందించిన గో వాస్కులర్ విభాగాన్ని ప్రారంభించిన గో హాస్పిటల్స్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాలకు వేగవంతమైన, సులభమైన ఆరోగ్య సంరక్షణ ట్రీట్మెంట్స్ అందించటం కోసం మొబైల్ డయాగ్నోస్టిక్ బస్సును అందుబాటులోకి తెచ్చిన హైప్రో డయాగ్నోస్టిక్స్.వెరికోస్ వెయిన్ ట్రీట్మెంట్ కోసం తెలంగాణలో మొదటి -సహాయక లేజర్ టెక్నాలజీ, మొబైల్ డయాగ్నోస్టిక్ బస్సును తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఏపి అసెంబ్లీ స్పీకర్.. అయ్యన్న పాత్రుడు, జాన రెడ్డి, కాంగ్రెస్ లీడర్ ప్రారంభించారు. గో హాస్పిటల్స్లో గో వాస్కులర్ను విభాగాన్ని ప్రారం భించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. హైద్రాబద్ జూబ్లీ హిల్స్ లో కొత్తగా ఏర్పాటు చేసిన గో హాస్పిటల్స్ లో వెరికోస్ వెయిన్ ,. వాస్కులార్ ట్రీట్మెంట్ కోసం తెలంగాణ తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-సహాయక లేజర్ టెక్నాలజీ, హైప్రో డయాగ్నోస్టిక్స్ తీసుకొచ్చిన మొబైల్ డయాగ్నోస్టిక్ బస్సును తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఏపి అసెంబ్లీ స్పీకర్.. అయ్యన్న పాత్రుడు, జాన రెడ్డి, కాంగ్రెస్ లీడర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెరికాస్ చికిత్స కోసం గో వాస్కులర్, మొబైల్ డయాగ్నోస్టిక్ బస్సు , లేటెస్ట్ ఆర్టిఫీషయల్ ఇంటెలిజెన్స్ ట్రీట్మెట్ ఎక్యుప్మెంట్ ను ప్రారంభానికి రావటం నాకు సంతోషంగా ఉందన్నారు కాంగ్రెస్ సీనియర్ లీడర్ జాన రెడ్డి. ముఖ్యంగా అత్యాధునిక సాంకేతిక తో గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలను విస్తరించడం నిజంగా ఒక గేమ్-ఛేంజర్ అన్నారు ఏపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు. ఏపి,తెలంగాణ లో తమ వ్యస్కులర్ స్పెషలిస్ట్ చాలా తక్కువ మంది డాక్టర్లు ఉన్నారని.. అత్యాధునిక సౌకర్యాలను కల్పిస్తూ.. వస్కులర్ ట్రీట్మెంట్ ను గ్రామీణ ప్రాంతాల్లో , మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్స్ టీమ్ ను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో లేస్టేస్ట్ వెరికొస్ వేయినేస్ నిలబడి ఉండే పోలీస్, హస్పిటల్ స్ లో పనిచేసే వారికి ఈ లేటెస్ట్ దయా గ్నోస్టిక్ సేవలు ఎక్కువగా ఉపయోగపడతాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలల్లో ఇలాంటి ఏఇ ఆధారిత వాస్కులర్ చికిత్సలను పేదవారికి అందేలా ప్రైవేట్ హాస్పిటల్స్ తో ఆరోగ్య శ్రీ తో అనుబంధ చేస్తే ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ఆ దిశగా ఏపి తెలంగాణ లో ప్రభుత్వ దృాఎష్టికి తీసుకెళ్తామని చెప్పారు. హాస్పిటల్స్ సి.ఈ.వో డాక్టర్ సువర్ణ నరవ ఇంటర్నల్ మెడిసిన్ లో ఎం.డి, కన్సల్టెంట్ ఫిజిషియన్ డయాబెటాలజిస్ట్) మాట్లాడుతూ.. గో హాస్పిటల్స్లో -వెరికోస్ వెయిన్ ట్రీట్మెంట్ కోసం తెలంగాణలో మొదటి ఏ ఐ-సహాయక లేజర్ టెక్నాలజీ రూపొందించిన గో వాస్కులర్ విభాగాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు ఆరోగ్య సంరక్షణ అనేది అందరికీ హక్కు అని తాము నమ్ముతున్నామని, ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. వారి దృాఎష్టి సరసమైన, అధిక-నాణ్యత వైద్య సేవలను అందించడమేనని, సేవలను మరింత మెరుగుపరచడానికి తమ ఆధ్వర్యంలో డయాగ్నోస్టిక్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రామ్ను సైతం ప్రారంభించామని తెలిపారు. అత్యాధునిక పరికరాలతో కూడిన ఈ మొబైల్ డయాగ్నస్టిక్ బస్సు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి రోగుల నుండి నేరుగా నమూనాలను సేకరిస్తుంది. వారు ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా సత్వర, నాణ్యమైన సంరక్షణను అందజేస్తుంది. ఈ కార్యక్రమం వారి ఔట్రీచ్, రూరల్ యాక్సెస్ ఇనిషియేటివ్ ద్వారా ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే తమ నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని ప్రతి మూలకు చేరుకోవడానికి అదనవు బస్సులతో విస్తరించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు, తద్వారా ప్రత్యేక, వెనుకబడిన వర్గాలకు ఆరోగ్య సంరక్షణ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలు కల్పిస్తుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాస్కులర్ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, ఎండోవాస్కులర్ సర్జరీ చీఫ్ డాక్టర్ సంపత్ వదిత్య మాట్లాడుతూ... ఎం.డబ్లూ టెక్నాలజీని ప్రవేశపెట్టడంతో కోతలు లేదా కుట్లు లేకుండా అతి తక్కువ హానికర ప్రక్రియతో రోగులు డేకేర్ శస్త్రచికిత్సతో పాటుగా త్వరగా కోలుకుంటారని తెలిపారు. వాస్కులర్లో తాము తెలంగాణకు నాయకత్వం వహిస్తున్నామని, అనారోగ్య సిరల కోసం మొదటి -సహాయక లేజర్ చికిత్సలు, వేగవంతమైన రికవరీ ఎక్కువ ఖచ్చితత్వాన్ని అందిస్తాయని అన్నారు. ఆధునిక డాప్లర్ స్కానింగ్ ఉపయోగించి మొత్తం ప్రక్రియకు కేవలం 5 నుండి 6 గంటలు పడుతుంది. తాము వాస్కులర్ సమస్యలను నిర్ధారిస్తామని, తక్కువగా ఇన్వాసివ్ చికిత్సలను అందిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అంతటా నిపుణుల ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రజల వరకు అందరికీ అందుబాటులో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు.

## అంబర్ నగర్‌లో పరిమితులు మించి నిర్మాణం అక్రమ నిర్మాణాన్ని ఆపుచేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్, అంబర్ నగర్‌లో పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు నెల రోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసారు. స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి పరిమితులు నిర్మిస్తున్నా నిర్మాణాన్ని దగ్గరకు వచ్చి నిర్మాణ పనులను ఆపి నోటీసు జారీచేసి వెళ్లిపోయారు. నిర్మాణదారుడు మాత్రం స్థానిక నాయకుల అండతో అధికారులు ఇచ్చిన నోటీసును పక్కనపెట్టి మరల నిర్మాణాన్ని కొనసాగిస్తున్నరు. మరల స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసారు. గురువారం రోజున టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి మరల నిర్మిస్తే కూల్చివేస్తామని నిర్మాణదా రుడికి హెచ్చరించి వెళ్లారు.